

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 30-9-2025 పేజీలు : 21


# రాజయ్య పేటలో ఉద్రిక్తత !



- 16 రోజులుగా మత్స్యకారుల ఉద్యమం
- బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు పై స్థానికుల ఆందోళన
- హోం మంత్రి కారును అడ్డుకున్న స్థానికులు
- హోంమంత్రి అనిత హామీతో సద్దుమణిగిన ఆందోళన

3 లో

## విద్యాలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



2 లో

## జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై విస్తృత అవగాహన

జీఎస్ బ్యూలస్ రివ్యూ మీటింగులో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

3 లో

## వాడిగా వేడిగా స్టాండింగ్ కమిటీ

- అధికారుల తీరుపై కమిటీ ఆగ్రహం
- జీతాల పెండింగ్ పై అధికారులను నిలదీసిన సభ్యులు
- కమిటీ అడిగిన ప్రశ్నలకు నీళ్లు నమిలిన అధికార యంత్రాంగం
- ఏ జెండాలోపలు అంశాలు పున పరిశీలన తర్వాతే ఆమోదం



**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో :** జీవీఎంసీ అత్యవసర స్టాండింగ్ కమిటీ సమావేశం వాడిగా వేడిగా సాగింది. ప్రధానంగా అధికార యంత్రాంగం తీరుపై, నిర్లక్ష్య వైఖరిపై కమిటీ మండిపడింది. స్టాండింగ్ కమిటీ సమావేశంలోనూ, కౌన్సిల్లోనూ తీర్మానించిన అంశాలను అమలు చేయకపోవడం ఏమిటంటూ గట్టిగా నిలదీసింది. స్టాండింగ్ కమిటీ చైర్మన్ మేయర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. కమిటీని తప్పుదారి పెట్టే మిగతా 2లో

## నిద్ర మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికారులు !

- శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ నిర్వాహకులపై చర్యలు ఎక్కడ !
- పొల్యూషన్‌తో ప్రజలు ప్రాణాలు గాలి లోకి...
- పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకొని ఆనందపురం అధికారులు
- ఆనందపురం మండలంలో సాగుతున్న బేకరీ అక్రమ వ్యవహారాలు
- తన దృష్టికి వచ్చిన పట్టించుకోని తహశీల్దార్

**విశాఖ సిటీ, మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం, వేములవలస గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ వల్ల ప్రజలకు అనేక సమస్యలు వస్తున్నప్పటికీ బేకరీ నిర్వాహకులు అవేమి పట్టించుకోవడం లేదు. పాడైన ఆహార పదార్థాలు అధిక ధరలకు వ్యక్రయిస్తూ ఒకపక్క సొమ్ము చేసుకుంటున్నారు. మరోపక్క బేకరీ నుంచి వచ్చే వ్యర్థాలను జనావాస ప్రాంతాలలోకి విడిచి పెడుతూ కాలుష్యానికి కారణం అవుతున్నారు. స్థానిక రాజకీయ నేతలు అండదండలతో బేకరీ మిగతా 2లో




## పాక్సో కోర్టు సంచలన తీర్పు

- నిందితుడికి జీవిత ఖైదుతో పాటు మరణించే వరకు కఠినమైన శిక్ష
- కాల యముడిగా మారిన తండ్రి
- సంచలన తీర్పులతో బాధిత మహిళలకు భరోసా
- విచారణలో బాధితరాలకు న్యాయం చేసిన దిశ పోలీసులు



2 లో

## పోలీస్ స్టేషన్లకు రౌడీషీటర్లు క్యూ

- బరితెగిస్తే పూర్తిగా భవిష్యత్ కోల్పోవడం ఖాయం
- బరితెగిస్తే రౌడీలకు ఇన్స్పెక్టర్ల స్ట్రాంగ్ వార్నింగ్
- బరితెగిస్తే ఎట్టకేలకు సీపీ ఆదేశాలను పాటిస్తున్న అధికారులు

**క్రైం బ్యూరో, మేజర్ న్యూస్ :** విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ దూకుడుతో నేరస్తులలో భయం పట్టుకుంది. విశాఖలో ప్రశాంత వాతావరణన్ని చెడగొట్టే అసాంఘిక శక్తులు పట్ల ఆయన ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రజా జీవనానికి మిగతా 2లో



రౌడీషీటర్లను హెచ్చరిస్తున్న పోలీస్ అధికారులు

## .. రౌడీషీటర్ల క్యూ

**(మొదటిపేజీ తరువాయి)** ఆటంకం కలిగించే వారిపైకఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఏ ఒక్కరిని వదలకుండా అందరిపై కొరడా ఝులిపిస్తున్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే కౌన్సెలింగ్కు రౌడీషీటర్లందరూ పోలీస్ స్టేషన్ కు తప్పనిసరిగా హాజరు కావాలంటూ ఇచ్చిన ఆదేశాలతో అందరూ పోలీస్ స్టేషన్లకు క్యూ కడుతున్నారు. దీంతో ఆదివారం స్టేషన్లో రౌడీల జాతర కనిపించింది. మరోపక్క పోలీసు బాస్ అదేశాలతో అధికారులు పరుగులు పెడుతున్నారు. ఒక్కసారిగా ఒకే రోజు ఆదివారం నాడు 1000 పైగా కేటుగాళ్ళు క్యూ కట్టడంతో చూసిన స్థానికుల్లో ఆశ్చర్యం నెలకొంది. శభాష్ సీపీ అంటూ అందరి నుంచి ప్రశంసలు వస్తున్నాయి. మరోసారి పోలీసు స్టేషన్ లో కొత్త టీం లను మారిస్తే మరింత క్రైం రేటు తగ్గే అవకాశం ఉన్నట్లు ప్రజలు కోరుతున్నారు. అలాగే కొందరు అనుభవం లేని అధికారులు ఉండడంతో, సమర్థవంతంగా వారు పని చేయలేక పోవడంతో వారివల్ల పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందిని ప్రజలు అంటున్నారు. మరోసారి ప్రతి స్టేషన్లో అనుభవం, ధైర్యం, నిజాయితీగా పని చేసే అధికారలకు పోస్టింగ్ ఇస్తే సిపి దూకుడుకి విశాఖ ప్రశాంతత సిటీగా మళ్ళీ పూర్వవైభవం వస్తుందని అంటున్నారు. ఇలా ఉండగా కౌన్సిలింగ్లో భాగంగా లా అండ్ ఆర్డర్ నుండి క్రైం ఇన్స్పెక్టర్ వరకు రౌడీల కు క్లాస్ పీకుతున్నారు. సక్రమంగా ఉంటే ప్రశాంతంగా బ్రతకండి, అరాచ కాలకు పాల్పడితే తాటతీసేందుకు మేము సిద్ధంగా ఉన్నా మంటూ హెచ్చరిస్తున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మార్పురావాలి. మీరు అందరూ మారాలి అంటూ రౌడీలకు ఇన్స్పెక్టర్లు స్ట్రాంగ్ వార్నింగులు ఇస్తున్నారు. రౌడీ అనేవాడు బరితెగిస్తే పూర్తిగా భవిష్యత్ కోల్పోవడం ఖాయమని స్పష్టం చేస్తున్నారు. ఇతర జిల్లాలకు రౌడీషీట్ మార్చుకుంటే వదిలేస్తాం అనుకోవడం మీ భ్రమ, ఎక్కడ ఉన్నా పోలీసు నిఘా ఉంటుందని చెబుతున్నారు. అయితే మరి కొన్ని స్టేషన్ పరిధిల్లో కొందరు రౌడీ షీటర్లు కౌన్సిలింగ్కు రాకుండా డుమ్మా కొట్టడం జరిగింది. వారికి పుష్కలంగా రాజకీయ అండదండలు ఉండటం వల్లే సదరు రౌడీషీటర్లు పోలీస్ స్టేషన్ కు కౌన్సిలింగ్ కు రాలేదనే విమర్శలు వస్తున్నాయి. రాజకీయ నేతల ఒత్తిడి వల్ల భయంతో రౌడీ షీటర్లను పోలీసులు పిలవలేక పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుత సిపి నేరాల నియంత్రణ పై దృష్టి సారించారు. నేరస్తులు తమ పాత జీవితాన్ని వదిలి కొత్త మార్గంలో ప్రవేశించి ఒక మంచి పని చేసుకుంటూ కుటుంబానికి అండగా నిలవా లని సూచించడం జరుగుతుంది. తన భవిష్యత్తుతో పాటు కుటుంబం మంచి కోసం కూడా నేరస్తులు ఆలోచించాలని క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకొని నేరాలు చేయవద్దు హితవు పలుకుతున్నారు.

## .. సేఫ్టీ అధికారులు

**(మొదటిపేజీ తరువాయి)** నిర్వాహకులు మరింతగా రెచ్చిపోతున్నారు. అధికారుల సహకారంతో తమ అక్రమ వ్యాపారాన్ని సక్రమంగా కొనసాగిస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు. తాము చేస్తున్న మోసాలకు అంతే లేకుండా పోతుంది. అడ్డు అదుపు లేకుండా సరైన అను మతులు తీసుకోకుండా ఒక గోడౌన్ నిర్వహిస్తూ అక్కడ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. తమ వ్యాపార సామ్రాజ్యాన్ని కూడా అక్రమ పద్ధతుల విస్తరిస్తూ తాము తయారు చేస్తున్న పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తుండటమే కాక వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ బేకరీ నిర్వాహకులపై ఇప్పటివరకు చాలాసార్లు సంబంధిత అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేదు. అధికారులు డబ్బుకు అమ్ముడు పోవడంతో బేకరీ నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తమ ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేస్తాము తమను ఎవరు కూడా టచ్ చేయలేరంటూ నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు. తాసిల్దార్ కానీ స్థానిక ఎమ్మెల్యే కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎవరూ తమను ఏమి చేసింది లేదంటూ ఉన్నత అధికారులను అవమానించే విధంగా మాట్లాడుతున్నారు. స్థానిక రాజ కీయ నాయకులు పట్ల కూడా హేళనగా మాట్లాడు తున్నారు. అక్రమ మార్గంలో సాగిస్తున్న వీరి వ్యాపారం మూడు4 పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నడం తో వీరి కళ్ళు నెత్తినెక్కాయి. తమ వ్యాపారంతో ఆర్థికంగా బాగా నిలదొక్కుకోవడంతో నిర్వాహకులు ఎవరిని ఖాతరు చేయడం లేదు. తమకు నచ్చిన ధరలకే పదార్థాలను విక్రయిస్తాము తమను ఎవరూ కూడా అడ్డుకోలేరు తమ వ్యాపారానికి ఎవరు కూడా ఆటంకం పరచలేరు అటు నాయకులు కానీ ఇటు అధికారులు కానీ అందరూ తమ చెప్పు చేతుల్లో ఉన్నారంటూ బేకరీ నిర్వహకులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బేకరీ లో విక్రయించే పదార్థాల తయారీ చేసే క్రమంలో విడుదల చేస్తున్న వ్యర్థాల వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. సుమారు 3000 జనాభాకు పైగా ఇక్కడ నివసిస్తున్నారు. వీరంతా బేకరీ వ్యర్థాల కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారు. స్వీట్స్ బేకరీ వ్యర్థాలను కాలువలోకి పారబోయడం వల్ల అక్కడ దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల కారణంగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడుతూ ఆసుపత్రులు చుట్టూ తిరుగు తున్నారు. కొందరు రోజుల తరబడి దీర్ఘ రోగాలతో మంచాన పడుతున్నారు అంతేకాదు కాలుష్యం వ్యర్థాలు వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి, తాగేం దుకు మంచినీరు దొరికే పరిస్థితి లేకుండా పోయింది. పచ్చని పొలాలు నేడు బీడు భూముగా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ బేకరీల వల్ల నుంచి వెలువడే కాలుష్యం వల్ల పంటలు సరిగా పండడం లేదు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. వేములవలస జంక్షన్ లో ఉన్నటువంటి శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ ఎప్పటినుంచో ఇక్కడ వ్యాపారాలు ను చిన్న చిన్న బ్రాంచీలతో సాగిస్తున్నారు అయితే ఈ బేకరీల్లో నాణ్యత లోపి స్తుందని, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పటికీ వారిని మభ్యపెట్టి తనిఖీలు నిర్వహించకుండా పంపేస్తు న్నారని తెలుస్తుంది. తనిఖీలు కొచ్చిన అధికారులు నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని సదరు బేకరీ వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం లేదంటూ చెబుతున్నారు. బేకరీ నిర్వాహకులను కాపాడేందుకు స్థానిక అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అధికారుల తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. బేకరీ యాజమాన్యం ఇచ్చే డబ్బుకు లొంగిపోయి వారు చేస్తున్న అక్రమ లావాదేవీలు పట్టించుకోకుండా వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండటం పట్ల సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. అక్కడి ప్రజలు స్థానిక అధికారులు దృష్టికి తీసుకువస్తే ఇది మా సమస్య కాదు అంటూ తప్పించుకున్న ప్రయత్నం చేస్తున్నారు. పై అధికారులకు ఫిర్యాదు చేసుకోండి అంటూ సలహా ఇస్తూ తప్పించుకుంటు న్నారు. స్థానిక తాసిల్దార్ దృష్టికి ప్రజలకు ఈ విషయం తీసుకెళ్లిన సరే ఆయన కూడా ప్రేక్షక పాత్ర వహిస్తు న్నారు. ఈ విషయంలో తాను ఏమీ చేయలేనంటూ ఆయన చేతులు ఎత్తేస్తున్నారు. తాసిల్దారు ఈ విషయంలో సీరియస్ గా స్పందించకపోవడం పట్ల స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తూ, ధనార్జన ధ్యేయంగా పాడిన పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, కలుషిత వ్యర్థాలను విడుదల చేసి ఆ ప్రాంత భూములలో పంటలు సరిగా పండకుండ చేస్తున్న నిర్వాహకులకు నేరుగా తాసిల్దార్ వత్తాసు పలకడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ బాలాజీ స్వీట్స్ బేకరీ కేరాఫ్ అక్రమంగా వ్యాపారాలకు అడ్రస్ గా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలు బ్రాంచ్లతో తన వ్యాపారాన్ని ఈ బేకరీ కొనసాగిస్తుందని చెబుతున్నారు. తన వ్యాపార అభివృద్ధి కోసం పాడైన ఆహార పదార్థాలను ఎక్కువ రోజులు నిల్వ ఉంచి వాటిని ప్రజలకు విక్రయిస్తుండటం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న పదార్థాలు కొనుగోలు చేయడం వల్ల ప్రజలు తరచు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని అంటున్నారు. సరైన అనుమతులు తీసుకోకుండా ఎస్సీ కాలనీ వద్ద ఒక గోడౌను ఏర్పాటు చేసుకొని అందు లోనే ఆహార పదార్థాలు తయారీ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బేకరీ నిర్వాహకులకు ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించి, వారిపై కేసులు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## .. వేడిగా స్టాండింగ్ కమిటీ

**(మొదటిపేజీ తరువాయి)** ప్రయత్నం చేయడంతో అధికారులపై అయిన మండిపడ్డారు. దీంతో కమిటీ సభ్యులు కూడా చైర్మన్ కు మద్దతుగా జతకలవడంతో అధికారులు తెల్ల ముఖాలు వేశారు. ఎజెండా ను ఒక రోజు ముందుగా తమకు అందించడం , కనీసం సమావేశం సంబంధించి ఫోన్ కూడా చేయకపోవడంపై కార్యదర్శిని సభ్యులు ముక్తకంఠంతో నిలదీశారు. మరో వైపు ఒకానొక సందర్భంలో కమిటీ చైర్మన్ పీల శ్రీనివాసరావు పై స్వపక్షం సభ్యులు నిలదీయడంతో ఆయన అవాక్కయ్యారు. ఎంత నచ్చచెప్పిన వారు వినకపోవడంతో వారిపై మేయర్ అసహనం వ్యక్తం చేశారు. చివరికి విషయం మీడియాలో వస్తుందని మేయర్ భయపడ్డారో ఏమో తెలియదు గానీ మీడియాను సమావేశం నుంచి కొద్దిసేపు బయటికి పంపించాలని అభ్యర్థించారు. అయితే మీడియా అందుకు అంగీకరించ పోవడంతో చివరకు ఆయన మౌనం వహించారు.

### మౌలిక సదుపాయాలకు లేని బడ్జెట్ ఇప్పుడు ఎలా వచ్చింది ?

జీవీఎంసీ వార్డుల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు లేని బడ్జెట్ ఇప్పుడు ఎలా వచ్చింది అంటూ సభ్యులు ఒంటికాలపై లేచారు. వార్డుల్లో విద్యుత్తు , త్రాగునీరు వంటి కనీస అవసరాలకు కూడా బడ్జెట్ లేదంటూ అధికారులు చెప్తున్నార న్నారు. ఏదైనా వార్డులోని అభివృద్ధి పనికి నిధులు కేటాయింపులో కింద స్థాయి నుంచి ఫైల్ పెడితే అది కమిషనర్ కి చేరేసరికి నెలల తరబడి సమయం పడుతుందని ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలు తరబడి జీతాలు చెల్లించుకుంటే క్రింది స్థాయి చిన్న చిన్న ఉద్యోగులకు నెలలు తరబడి జీతాలు చెల్లించకపోతే వారి పరిస్థితి ఏమిటనీ ప్రశ్నిం చారు. శానిటేషన్ విభాగం సంబంధించి తాత్కాలిక ఉద్యోగుల ఏర్పాటు వంటి అంశాలు పారదర్శకంగా లేవని పూర్తి సమాచారం సభ్యులకి ఇవ్వకపోవడంలో అధికారుల ఆంతర్యం ఏమిటని మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వెళ్లలేని పరిస్థితి తమకు ఉండదని మీరు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మేయర్ పీల శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే సమా వేశం నాటికి ఏ ఒక్కరికి జీతాలు పెండింగ్ ఉండ కూడదని అధికారులకు ఆదేశించారు.

### తెల్ల ముఖాలు వేసిన అధికారులు ..

ఎజెండాలో పలు అంశాలు పై చర్చ సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికా రులు తెల్ల ముఖాలు వేశారు. కొత్తగా వాహనాలకు డ్రైవర్ల నియమకంపై అజెండాలో అంశాన్ని అధికారులు ప్రస్తావించగా ఇప్పటివరకు మూలన పడిన వాహనాల డ్రైవర్లు ఏం చేస్తున్నారని మేయర్ ప్రశ్నించారు. ఉన్న డ్రైవర్లను ఉపయోగించుకోకుండా కొత్త డ్రైవర్లు ఎందు కని అడిగారు. అంతేకాకుండా పలు వాహనాలకు ఒక డ్రైవరే ఉన్నారని ఆ డ్రైవర్తోనే వాహనాలు నడిపిస్తున్నా మని మేయర్కు అధికారులు సమాధానం చెప్పారు. మీరు ఒక డ్రైవర్తో శానిటేషన్ విభాగల సంబంధించి వాహనాలు నడిపితే యూనియన్ ఒప్పుకోదని, వాహనం నడపకుండా స్టాండింగ్ కమిటీని తప్పు త్రోవ పట్టించ వద్దని మేయర్ అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటివి పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోక్సో కోర్టు సంచలన తీర్పు

**• నిందితుడికి జీవిత ఖైదుతో పాటు మరణించే వరకు కఠినమైన శిక్ష • కాల యముడిగా మారిన తండ్రి • సంచలన తీర్పులతో బాధిత మహిళలకు భరోసా • విచారణలో బాధితరాలకు న్యాయం చేసిన దిశ పోలీసులు**

**క్రైం బ్యూరో, మేజర్ న్యూస్ :** సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. చాలామంది వావి వరసలు మరిచి ప్రవర్తిస్తున్నారు. మానవ మృగాలుగా మారి మహిళలపై మైనర్ బాలికలపై అత్యాచారాలకు తెగబడుతున్నారు. చివరికి కన్న కూతుర్ని కూడా వదలని పరిస్థితులు నెలకొన్నాయి. నేటి సమాజంలో మహిళలకు భద్రత లేకుండా పోయింది. ప్రతిరోజు ఏదో ఘటన ఎక్కడో చోట జరుగుతూనే ఉంటుంది. తాజాగా ఓ కేసుకు సంబంధించి విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మానవ మృగంగా మారి కన్న కూతురిని కాటేసిన ఓ ప్రబుద్ధుడికి సరైన శిక్ష విధించింది. కన్న కూతురిపై లైంగిక దాడి చేసిన తండ్రి కేసులో ఈ సంచలన తీర్పు ఇచ్చింది కోర్టు (2025 సం) ఏప్రిల్ నెలలో భీమిలీ పోలీసు స్టేషనలో 5 ఏళ్ల చిన్నారి పై జరిగిన అత్యాచారం కేసుగా నమోదు చేసారు. విచారణ నిమిత్తం దిశ పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కేవలం ఆరు నెలల్లో కీచక తండ్రికి శిక్షపడేలా చేశారు. దీనితో పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

నిందితుడు మరణించిన వరకు జైలు శిక్ష విధిస్తూ జరిమానా విధించింది. బాధితురాలికి ప్రభుత్వం తరుపున రూ. 5 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొంది. ఈ కేసులో న్యాయం జరిగేలా వాదనలు వినిపించిన స్పెషల్ పీపీకి ధన్యవాదాలు తెలిపారు. బాధితులు. ఈ కేసులో ఆధారాలు అన్ని కోర్టు ఎదుట హాజరు పరిచి సత్వరం న్యాయానికి తోడ్పడ్డారు మహిళ పోలీసులు ఈ కేసు విషయంలో అటు పోలీసులు కూడా సమర్థవంతంగా పని చేశారు.

వరుసగా అత్యాచారం కేసులో శిక్షలు పడేలా అలాగే బాధిత మహిళకు న్యాయం జరిగేలా దిశ ఏసీపీ ఒక అడుగు ముందుకు వేసి కీచికులకు శిక్షలు పడేలా దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్ :** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా సోమవారం కనకమహాలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఐదు రకాల పుష్పాలతో పంచ పుష్పార్చన జరిపారు. అమ్మవారి విద్యాలక్ష్మి అలంకరణకు హైదరాబాద్ వాస్తవ్యులు అంజన్ కుమార్ 55 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే అమ్మవారి అలంకరణకు పట్టు చీరలను సౌత్ ఇండియా షాపింగ్ మాల్, లక్కీ షాపింగ్ మాల్ వారు అందజేశారు. కాగా విద్యాలక్ష్మి అలంకరణలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా కనకమహాలక్ష్మి అమ్మవారు మంగళవారం గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

# జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై విస్తృత అవగాహన

**- జీఎస్ బ్యూఎస్ రివ్యూ మీటింగులో జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్**

**- నోడల్ అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచన**



**విశాఖ సిటీ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఇతర ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు చేకూరుతున్నలబ్ధిపై అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం జరిగిన సమీక్షలో ఆదేశించారు. సచివాలయాల సిబ్బందిని ఛాంపియన్లుగా గుర్తించామని, వారు ప్రజలకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. గ్రామీణంలో డీఆర్డీఏ, పట్టణంలో యూసీడీలోని మహిళల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతానికి ఇప్పటికీ ధరలు ఎలా మారాయి అనే విషయాన్ని విడమరిచి చెప్పాలన్నారు. సచివాలయాల పరిధిలో ఐదు రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ లో భాగంగా సిబ్బంది ఫీల్డ్ లోకి వెళ్లినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నాలుగు వారాలకు తగిన విధంగా షెడ్యూల్ రూపొందించి అందించాలని, సచివాలయాల కో-ఆర్డినేటర్ ను ఆదేశించారు. సెలవులను మినహాయించి మిగిలిన రోజుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రచార మెటీరియల్ పంపించాలని సంబంధిత అధికారులకు చెప్పారు. నోడల్ అధికారులు, ఎంపీడీవోలు పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయడానికి వెళ్లిన సమయంలో సచివాలయ సిబ్బంది జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను కలెక్టర్ కు వివరించారు. డ్యాష్ బోర్డు సమచారానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని, నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, పీఎం సూర్యఘర్, పీ-4 మ్యాపింగ్.. మార్గదర్శుల రిజిస్ట్రేషన్ స్టేటస్, వాహన మిత్ర రిజిస్ట్రేషన్, రైస్ కార్డుల పంపిణీ, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హోమ్ డ్యాష్ బోర్డు నిర్వహణ, ఆధార్ సీడింగ్, ఇ-కేవైసీ, ఏపీ సేవా పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది హాజరు తదితర అంశాలపై సోమవారం సాయంత్రం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పీ-4లో భాగంగా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసి కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించారు. తల్లికి వందనంలో వచ్చిన దరఖాస్తులను నిర్దీత సమయంలో పరిష్కరించాలన్నారు. వర్క్ ఫ్రం హోమ్ వివరాల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఫలితాలు మెరుగుపడాలని నిర్దేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకో వాలని జడ్పీలను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహి ంచాలని, సమయపాలన పాటించని సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని చెప్పా రు. 79 మోడల్ పంచాయతీల్లో కమ్యూనిటీ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, 165 కేటిల్ షెడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. పారి శుధ్య చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధు లు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డెంగీ, మలే రియా,డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా తాగునీటిని శు ద్ధి చేయాలని, ట్యాంకులను, పైప్ లైన్లను శుభ్రం చేయాలని ఆదేశించారు.

# అపోలో ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం

**ఆరిలోవ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** అపోలో హాస్పిటల్స్ రెండు ఆరోగ్య ప్యాకేజీలను ప్రారంభించింది. ఈ ప్యాకేజీలు ప్రజలు తమ ప్రస్తుత గుండె పరిస్థితిని అర్థంచేసుకోవడానికి, భవిష్యత్తులో రూ. 999 రూ. 3999 తగ్గింపు ధరలకు గుండె జబ్బుల ప్రమాదాన్ని గుర్తించడానికి సహాయపడటానికి రూపొందిం చబడ్డాయి. జీవనశైలిని అలవర్చు కునేలా ప్రజలను ప్రోత్సహించడానికి వైజాగ్ లోని అపోలో హాస్పిటల్స్ జుంబా కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది, ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కైలాష్ హిల్స్ లో జరిగిన జుంబా సెషన్ లోవిశాఖపట్నం అపోలో హాస్పిటల్స్ లోని కార్డియాక్ విభాగం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. దిబ్యా కుమార్ బారువా-సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్ డా.ఎన్.కె.పాణిగ్రాహి-సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ హెచ్ ఓ డి కార్డియాలజీ,డా. శశాంకచుండూరి - సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.జె.కె.త్రివేది-సీనియర్ కన్సల్టెంట్,డా. చక్రధర్ పెడాడ- ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. రవికాంత్ టి- ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డా. అనురాధ, డా.రాజేష్.. డా. ఎల్, చక్రధర్- ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు రామచంద్ర జె చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్డా. కృష్ణప్రసాద్- యూనిట్ హెడ్‌ఉఅ




డా. బాలకృష్ణవి - మెడికల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# జివిఎంసిపీజీఆర్ఎస్ లో 112 వినతులు



**- జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 112 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలిసి జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 112 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 22, 3వ జోన్ కు 22, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 07, 6వ జోనుకు 20, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 59, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 07, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 112 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, గోవిందరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీ లు- కె.వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, యుసిడి-డిపిఓ శాంతి కుమారి, ఏసిపి లు, సివిఇ డా.ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యపేటలో ఉద్రిక్తత పరిస్థితులు..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు పై 16 రోజులుగా మత్స్యకారుల ఉద్యమం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత ఆ ప్రాంతంలో సోమవారం పర్యటించారు. స్థానికుల ఆందోళనల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ హోం మంత్రి కారును స్థానికులు అడ్డుకున్నారు. బల్క్ డ్రగ్ పార్కు వద్దు, మా ప్రాణాలు ముద్దు అంటూ నినాదాలు, ప్ల కార్డుల ప్రదర్శన నిర్వహించారు. బల్క్ డ్రగ్ పార్కు ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో హోంమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**తీవ్ర రూపం దాల్చిన ఆందోళన..**

నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో అక్కడి స్థానిక ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది ప్రభుత్వ అనాలోచిత చర్య అంటూ ధ్వజమెత్తారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వస్తుందని ఆరోపించారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజలకు పెద్దగా ఇటువంటి ఉపయోగం ఉండదని, దీని ఏర్పాటులో ప్రజా విపరీ సేకరణ తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదంటూ స్థానికులు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఈ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోం మంత్రి వాహనాన్ని ఘోరావ్ స్థానికులు తమ నిరసన తెలియజేశారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన వదిలేదని అక్కడి మత్స్యకారులు స్పష్టం చేశారు.

**హోంమంత్రి హామీ..**

బల్క్ డ్రగ్ పార్క్ ను రద్దు చేయాలని మత్స్యకారుల డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఆర్థిక తమ డిమాండ్ ను తెలియజేస్తూ నిరసన తెలియజేశారు. మీ అభిప్రాయాలను ప్రభుత్వ తీసుకెళ్తానని హోం మంత్రి తెలిపారు. అప్పటివరకు బల్క్ డ్రగ్ పార్క్ విషయంలో ముందుకెళ్లకుండా హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. బల్క్ డ్రగ్ పార్క్ సమస్యపై కమిటీ వేస్తానని హోం మంత్రి ప్రకటన చేశారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.హోంమంత్రి హామీతో స్థానికులు శాంతించడం జరిగింది.

# అక్టోబర్ 2న మాంసం దుకాణాలకు, జంతు వధశాలలకు సెలవు

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం, చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలో వేటమాసం, కోడి మాంసం, చేపలు, రొయ్యలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనందున సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయాలని, అతిక్రమించి ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించిన, జంతు వధ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని కమిషనర్ తెలియజేశారు.




## కనకమహాలక్ష్మి ఆలయ ఈవోగా నానాజీ



**చీపురుపల్లి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ :** గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఎస్. నానాజీ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని ఎనిమిదో రోజు కనకమహాలక్ష్మి అమ్మవారిని శ్రీ సరస్వతి దేవిగా అలంకరించి పూజలు జరిపారు. సరస్వతి దేవి అవతారాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత సామూహిక సరస్వతి దేవి పూజలతో పాటు పుస్తక పూజలను నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలు, చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, బిజెపి నాయకులు ఇప్పిలి నీలకంఠం, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** గజపతినగరం నియోజకవర్గం దత్తి రాజేరు మండలంలోని దత్తి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరిశీలించారు. హెలిపాడ్ నుండి ప్రజా వేదిక వరకు, ముఖ్య మంత్రి వెళ్లే మార్గాన్ని, వాహనాల పార్కింగ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తో ముఖాముఖి సభ, ఏర్పాట్లు, ముఖ్యమంత్రి విశ్రాంతి కోసం ఏర్పాటు చేసే గ్రీన్ రూమ్, తదితర ఏర్పాట్లుపై అధికారులతో చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోనున్న పింఛన్దారుల యొక్క గృహాలను కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఎస్పి ఆర్.దామోదర్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెసి సేతు మాధవన్, ఎస్పీ సౌమ్య లత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షలతో నీటి సరఫరా యంత్రాల మరమ్మత్తులు



**చీపురుపల్లి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ :** రూ.3 లక్షలతో నీటి సరఫరా యంత్రాల మరమ్మత్తులు మేజర్ పంచాయతీ పరిధిలో తాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం కోసం రూ. 3 లక్షలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు హామీ ఇచ్చారు. శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశములతో రామ్ మల్లిక్ నాయుడు చీపురుపల్లి పట్టణ, ఇతర ప్రాంతాలకు సరఫరా చేయుచున్నటువంటి నీటి సరఫరా విభాగానికి చెందిన మొటార్లను, ట్యాంక్ లను సోమవారం పరిశీలించారు. నీటి సౌలభ్యత, క్లోరినేషన్ ఇతరత్రా అంశాలపై సంబందిత అధికారులతో చర్చించి భవిష్యత్ లో త్రాగు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భముగా అధికారులు మోటార్లు, పనిముట్లు మరమ్మత్తులకు సంబంధించి సుమారు రూ.3 లక్షల ఖర్చు అవుతుందని అధికారులు చెప్పడంతో ఈ మొత్తాన్ని మంజూరు కొరకు శాసనసభ్యుల దృష్టిలోవుంచి మంజూరు చేయగలమని హామీ ఇచ్చారు. ఆయన తో పాటు ఎంపీడీఓ ఐ సురేష్, కార్యదర్శి ఝాన్సీ రాణి, నీటివిభాగం ఇంజనీరింగ్ అధికారులు, టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పైడితల్లి అమ్మవారి జాతరలో....

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 29: మేజర్ న్యూస్ :** అందరి సమన్వయంతో పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మొత్తం 10 అంశాలను అజెండాలో పొందుపరచగా వాటన్నిటికీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో నగరపాలక సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు వివరించారు. సమావేశం అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమర్థవంతమైన సేవలు అందించి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలను అందజేశామన్నారు. ఇప్పటికే రహదారుల మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వీధి దీపాలు శతశాతం వెలిగే విధంగా కృషి చేస్తున్నామన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమాను తిరిగే సమయంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ 900 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవ సందర్భంగా ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నగరపాలక సంస్థకు మంచి పేరు వచ్చే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. పండుగ మూడు రోజులు తాగునీటి సరఫరా జరిగే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యులు అల్లు చాణక్య, జివి రంగారావు, సుంకర నారాయణస్వామి, రేగాన రూపా దేవి, అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, డీఈ శ్రీనివాసరావు, ఏసీపీలు రమణమూర్తి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి.. వారికి ఆర్థిక నిధి



**భోగాపురం, సెప్టెంబర్ 29 : మేజర్ న్యూస్ :** పేదవారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు.నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం పూసపాటిపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు సహాయ నిధిని అందించారు. వారిలో రౌతు సత్యనారాయణకి రూ 1,35,038, నడుపూరి రుక్మిణికి రూ 31,624, రౌతు సత్యంకి రూ 28,699 అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, క్లస్టర్ ఇంచార్జ్ దంగా భూలోక, పూసపాటి పాలెం సర్పంచ్ రౌతు సోమినాయుడు, గుంపాం మాజీ సర్పంచ్ కొత్తకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించాలి

### మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల డిమాండ్




నెల్లిమర్ల, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ : నగర పంచాయతీలో నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో కౌన్సిలర్లకు ప్రోటోకాల్ పరంగా ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. పలు సమస్యలను సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద స్విచ్చులు సక్రమంగా పని చేయడం లేదని, దాని వల్ల ప్రమాదం పొంచి ఉందని కౌన్సిలర్ లెంక హైమావతి చెప్పారు. ప్రధాన మురుగునీటి కాలువల్లో పూడికలు తొలగించాలని ముడిమంచి లక్ష్మి కోరారు. మున్సిపల్ సిబ్బందిలో కొంతమంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదని సమావేశంలో పలువురు సభ్యులు ప్రస్తావించారు. 5, 6, 7 వార్డులకు కుళాయిల ద్వారా బురదనీరు సరఫరా అవుతోందని, సమస్య పరిష్కరించాలని మైపాడ ప్రసాద్ కోరారు. కమిషనర్ జయరాం మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఓపెన్ జిమ్ పరికరాలు గాంధీనగర్ కాలనీలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలు



**లక్కవరపు కోట, సెప్టెంబర్29, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణం లో నిర్వహిస్తున్నశ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం దుర్గమ్మ సరస్వతి దేవి అవతారం లో పూజలు అందుకున్నారు ఈ సందర్భంగా వేద పండితుల అక్క జ్యోతుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అలాగే సరస్వతి హోమంను వైభవం గా సోమవారం ఉదయం నిర్వహించారు సాయంత్రం అమ్మ వారికి కుంకుమ పూజలు వెంకటేశ్వర స్వామి దివ్యోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మహిళలు గురు బృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం

**- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గణేష్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్, అక్షర డెంటల్ క్లినిక్, మణికంఠ మెడికల్ అహుతి.**

**- మంటలను ఆర్పుతూ మొరా యించిన ఫైర్ వాహనం.**

**- పాలకొండ, ఆమదాలవలస వాహనాలు రాక**





**కొత్తూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ బత్తిలి రోడ్డు లో గల గణేష్ ఎలక్ట్రీకల్ మరియు ప్లబింగ్ స్టోర్స్ లో ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ప్రమాద వశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో సర్వస్వం అగ్నికి అహుతయ్యాయి. ఈ ప్రమాదం లో అక్షర డెంటల్ క్లినిక్, మనికంఠ మెడికల్ స్టోర్స్ కు తీవ్ర నష్టం వాటిల్లింది. రాత్రి భాగం న ప్రమాదం జరగడంతో గణేష్ ఎలక్ట్రికల్ లో అగ్ని కీలలు తీవ్రంగా వ్యాపించడం తో మంటలు అదుపు చేయలేక పోయారని స్థానికులు తెలిపారు. గణేష్ ఎంటర్ ప్రైజస్ లో పెయింట్స్, ప్లేవుడు షీట్ లు ఎలక్ట్రీకల్ సామానులకు అగ్నికీలలు వ్యాపించడం వలన అదుపు చేయలేక పోయారు. సమాచారం అందిన వేంటనే కొత్తూరు అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేస్తుండగా అగ్ని మాపక వాహనం మొరాయించింది. పాలకొండ, ఆమదాలవలస ఫైర్ స్టేషన్లు కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ వాహనాలు చేరుకోని మంటలు అదుపు చేయడానికి కృషి చేశారు షాపు మొత్తానికి అగ్నికీలలు వ్యాపించడం తో మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తుండగా వాహనం లో నీళ్లు లేకపోవడం , మళ్ళీ వాహనం వచ్చేసరికి కళ్ళముందే కాలిపోతుండడం తో ఏమీ చేయలేని దుస్థితి నెలకొంది. ఎలక్ట్రీకల్ స్టోర్స్ జరిగిన ప్రమాదం వలన పైన మేడ పైన గల అక్షర డెంటల్ లో పరికరాలు, ఎ సి, పర్నేచర్ ముద్ద ముద్దయింది. ఒక్క వస్తువు కూడా మిగలలేదు. అదేవిధంగా మణికంఠ మెడికల్ స్టోర్స్ లో మందులు వేడి దాటికి పూర్తి గా పనికి రాకుండా పోయాయి.సుమారు ఏడు గంటల కాలం శ్రమించి మంటలు అదుపు లోనికి తీసుకొని వచ్చారు ఆస్తి నష్టం సుమారు రెండు కోట్లు రూపాయలు ఉంటుందని అంచనా.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 దరఖాస్తులు

**- పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు**



**పలాస, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 13 దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.కార్యక్రమం లో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు, టిడ్కో ఇల్లు మంజూరు,ఖాళీ స్థలాల పన్ను కొరకు వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు అందినట్లు కమిషనర్ రామారావు చెప్పారు.అందులో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు కొరకు 06,టిడ్కో ఇల్లు మంజూరు కొరకు 4,ఖాళీ స్థలాల పన్ను కొరకు 3, మొత్తం 13 దరఖాస్తులు అందినట్లు, ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని,ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల ను మార్చి 2026 సరికి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

# అర్జీలు పరిష్కారంలో అలసత్వం లేకుండా చూడాలి

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**- 93 అర్జీలు స్వీకరణ**



**శ్రీకాకుళం, సెప్టెంబర్, 29 మేజర్‌న్యూస్:** అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయా శాఖలకు సంబంధించిన సమావేశాల వివరాలను సిపిఓ కి అందజేసింది లేనిది అడిగి తెలుసుకొని ఇవ్వని వారు సత్వరమే అందజేయాలని ఆదేశించారు. ప్రతీ శాఖకు ఎన్ని పిజిఆర్ఎస్ దరఖాస్తులు వస్తున్నాయి ఎన్ని పరిష్కారం చేశారో వివరాలను, సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ జిల్లా స్థాయి, నియోజక వర్గం, మండల స్థాయిలో సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై సమావేశాలు నిర్వహించాలన్నారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ 27, మున్సిపల్ కార్పొరేషన్ - 16, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 6, ఎపిఈపీడిసియల్ 5, పంచాయతీ రాజ్ 10, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ 5, పబ్లిక్ హెల్త్ 3, వ్యవసాయ శాఖ 3, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆర్డబ్ల్యుఎస్, ఆర్ అండ్ బి, గ్రామీణాభివృద్ధి, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ, వాటర్ రిసోర్సెస్, ఎపి ఎస్ ఆర్టీసీ 2 చొప్పున, నైపుణ్యాభివృద్ధి, గ్రౌండ్ వాటర్, హెల్త్, భూగర్భ గనులు, సమగ్ర శిక్ష శాఖలకు ఒక్కొక్క చొప్పున సోమవారం 93 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బిసి స్టడీ సర్కిల్ లో డియస్సీకి శిక్షణ తీసుకొని డియస్సీకి ఎంపికైన 12 మందిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అభినందించారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ బ్యానర్ ను ఆవిష్కరించారు.




# కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలి

**- పాలకవర్గం కాల పరిమితి లోగానే పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**: మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు**



**పలాస, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం అభివృద్ధిలో అధికారులతో పాటు పాలక వర్గ సభ్యులు భాగస్వామ్యం కావాలని పాలకవర్గం కాలపరిమితి ముగిసే లోగానే పెండింగ్ పనులను గుత్తేదారులు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు కోరారు.సోమవారం పలాస కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎజెండా లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో అభివృద్ధి ఒక ఎజెండా అని,సమకాలిన సమస్యల పరిష్కారానికి, ప్రజలు ఆకాంక్షించే విధంగా పరిపాలన అందించడానికి స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులు తీసుకున్న విధానపరమైన తీర్మానాలు,నిర్ణయాలు తూచా తప్పకుండా అమలు పరచడానికి ప్రభుత్వ అధికార యంత్రాంగం విధిగా తమ బాధ్యతలను నిర్వహించాలని,ఇందులో రాగద్వేషాలకు అతీతంగా ప్రభుత్వ నిర్ణయాలు కార్యాచరణ క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.ప్రతి పాలకవర్గం తమకు ప్రజలు ఇచ్చిన అధికార కాల పరిమితి లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి ఫలాలు కార్యరూపం దాల్చాలని ప్రతి ప్రజా ప్రతినిధి కోరుకుంటాడని అన్నారు.అందుకు అధికారులు అది కార్యరూపం దాల్చడానికి చిత్తశుద్ధితో సేవలు అందించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ కర్రి మాధవరావు మాట్లాడుతూ..తాళబద్ర పరిధిలో ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా పాడైందని, వర్షం పడితే గోతుల్లో నీరు చేయడంతో వాహన చోదకులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఎన్నో ఏళ్ల నుంచి కౌన్సిల్ దృష్టికి తెచ్చిన గాని కమిషనర్ తగు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అంశానికి స్పందించిన చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ కౌన్సిలర్ మాధవరావు అడిగిన సమస్య విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఒక నోట్ పెట్టి ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు మాట్లాడుతూ.. తమ వార్డులో జంగిల్ క్లియరెన్స్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అలాగే కొన్ని వీధులలో సిసి రోడ్లు నిర్మాణానికి మున్సిపల్ ఆమోదం పొందినప్పటికీ, ఇంతవరకు కార్యచరణలోకి పనులు చేపట్టకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దశలో కొందరు కౌన్సిలర్లు చాలాకాలంగా తమ వార్డుల్లో మున్సిపల్ ఆమోదం పొందిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నప్పటికీ,ఏ కార్యక్రమాలు కార్యచరణకు నోచుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం పాలకవర్గం పదవీకాలం ముగిసే సమయం దగ్గర పడిందని,ఇప్పటికైనా అధికారులు పాలకవర్గాన్ని గౌరవించి,పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కొందరు సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ. రాష్ట్రంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘానికి ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉందని,స్థానిక మున్సిపల్ అభివృద్ధిలో ప్రాధాన్యత క్రమంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,అందులో భాగంగా శివారు ప్రాంతాలతో పాటు పట్టణీకరణ అభివృద్ధిలో కూడా సమానంగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ,సప్ప అమ్మోజి,సనపల సింహాచలం,బెల్లాల శ్రీనివాసరావు,సవర సోమేశు, దువ్వాడ సత్యవతి,దున్న నిర్మల,బోర.చంద్రకళ, బల్ల రేవతి శ్రీనివాస్,డొక్కరి తులసి,కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్ తోపాటు మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## భూలోకమాత అమ్మవారిని దర్శించుకున్న కేకే రాజు



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియజకవర్గం 24వార్డు రేసపువానిపాలెంలో శ్రీశ్రీశ్రీ భూలోకమాత అమ్మవారు ఆలయం వద్ద జరుగుతున్న అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవములలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని భూలోక మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి,రేసపువాణిపాలెం గ్రామం అధ్యక్షులు బేరి గురుమూర్తి రెడ్డి,ఉమా మహేశ్వర రెడ్డి,ఉత్తర నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కర్రీ మురళీకృష్ణ రెడ్డి,జగదీశ్,లావణ్య,శ్రీనివాసరెడ్డి,జగన్,రాముడు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## రామాలయాలకు శంకుస్థాపన చేసిన గంటా





**పద్మనాభం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో రూ. 1.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన రెండు రామాలయాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లిలో రూ. 1.20 కోట్లతోనూ.. తునివలసలో రూ. 60 లక్షలతో ప్రతిపాదించిన రామాలయాలకు కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద దేవాదాయ శాఖ నిధులను సమకూర్చింది. రెడ్డిపల్లిలో ఆలయానికి రూ. 20 లక్షలు.. తునివలసలో ఆలయానికి రూ. 10 లక్షలు చొప్పున స్థానికంగా ఆర్థిక సహకారం అందించాల్సి ఉంటుంది. ఆలయాల ప్లాన్ లకు దేవాదాయ శాఖ నుండి కూడా ఆమోదం తెలియజేశారు. రెండు నిర్మాణాలకు టెండర్లు కూడా ఖరారు చేసిన నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గంటా ఆదేశించారు. రెడ్డిపల్లి మెయిన్ రోడ్ లోని డ్రైనేజీని పరిశీలించి.. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. తునివలస గ్రామంలో శంకుస్థాపన పూర్తయిన తర్వాత స్థానిక గ్రామ మహిళల యోగక్షేమాలని అడిగి తెలుసుకుని, అనంతరం వారు అభిమానంతో ఇచ్చిన పుట్టగొడుగులను ఎంతో ఆప్యాయంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదరరావు, టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్‌ఏఎన్ మూర్తి, ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్, పద్మనాభం పిఏసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు, పద్మనాభం ఎంపిటిసి కంటుబోతు లక్ష్మినాయుడు, కూటమి నాయకులు గులమజ్జి మహేశ్వరరావు, జి పెద్ద ఎర్రి నాయుడు,కంటుభుక్త వెంకటలక్ష్మి, కర్నిడి శ్రీరాములు, ఆవాల గంగరాజు, పావని, కంటుబోతు ఎర్రినాయుడు,ఈగల శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ప్రతిభావంతులకు సత్కారం

### కాలితో పరీక్ష రాసి విజయం సాధించిన సింహాచలం నాయుడు

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్ః** పుట్టకతోనే రెండు చేతులూ అంగవైకల్యం కలిగి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఎడమ కాలుతో పరీక్ష రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన ప్రతిభావంతుడు జామి సింహాచలం నాయుడుని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం అభినందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత అధ్వర్యంలో సింహాచలం నాయుడిని కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, ఇతర అధికారులు అభినందించినవారిలో ఉన్నారు. నాయుడుది విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం. ప్రాథమికోన్నత విద్యాభ్యాసం ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలో సాగటంతో లోకల్ కేటగిరీలో ఇక్కడి నుంచే ఎస్జీటీకి ఎంపికయ్యాడు. సింహాచలం నాయుడుకు రాష్ట్ర స్థాయిలో 320వ ర్యాంకు రాగా, దివ్యాంగుల కేటగిరీలో 4వ ర్యాంకు వచ్చింది. మెగా డీఎస్సీలో మాత్రం ఓపెన్ కేటగిరీలోనే ఉద్యోగం సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు.

# గూగుల్ భూసేకరణపై గంటా ఆగ్రహం

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణకు అవాంతరాలు సృష్టించే ప్రయత్నాల పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కీలక పాత్ర పోషించిన పెద్దలకు బినామీగా వ్యవహరించి ఉత్తరాంధ్ర భూ దందాలలో చక్రం తిప్పిన వ్యక్తి ప్రోద్భలంతో రైతులకు తెలీకుండా కోర్టులో కేసు నమోదు కావడాన్ని జిల్లా యంత్రాంగం సహా ఎమ్మెల్యే సీరియస్ గా తీసుకున్నారు. ఈ పరిణామంపై ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా, ఆర్డీఓ సంగీత్ మాథుర్ తర్లువాడ రైతులతో సోమవారం సమావేశమయ్యారు. కోర్టులో కేసు వేసిన విషయమే తమకు తెలీదని రైతులు చెప్పారు. మరణించిన రైతు పేరు కూడా కేసులో ఉందన్న సమాచారం విస్మయానికి గురి చేసిందని పేర్కొన్నారు. గత కొన్నాళ్లుగా ప్రభుత్వ భూ సేకరణ ప్రయత్నాలను ఆటంక పరిచేలా తమను తప్పుదారి పట్టిస్తున్నారని ఆ బినామీ వ్యక్తి గురించి ఎమ్మెల్యేకు.. ఆర్డీఓకు రైతులు తెలియజేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గంటా.. తక్షణమే పోలీస్ కేసు నమోదు చేసి,



బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరణించిన రైతు పేరు ఆ కేసులో ఉండడాన్ని ప్రస్తావిస్తూ.. ఆ రైతు తరపున వకాల్తా ఎలా దాఖలు చేశారో నిగ్గు తేల్చాలని సూచించారు. విశాఖ ఐటీ గతిని మార్చే గూగుల్ డేటా సెంటర్ వంటి అంతర్జాతీయ సంస్థ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న భూసేకరణకు తప్పుడు దారిలో అడ్డుపడుతున్న వారికి గుణపాఠం చెప్పేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు.

## పాత్రికేయులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**- ఎస్సీఆర్డబ్ల్యూఏ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ**

**- హాజరైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**



**ఆరిలోవ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఒత్తిడితో పని చేసే పాత్రికేయులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో పాత్రికేయులు గుండెపోటుతో మరణిస్తున్న సంఘటనలు తనను తీవ్రంగా కలచి వేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పౌర గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యం, ఆదాయం ఈ రెండు అంశాల పై పాత్రికేయులు దృష్టి సారించాలని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా రావడంతో పాత్రికేయ పని ఒత్తిడి తీవ్రమైంది అన్నారు దాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ 2016 లో స్థాపించిన ఈ సంస్థ దిన దిన ప్రవర్తమానమై పాత్రికేయులకు, ప్రజలకు ఎంతగానో చేరువైందని చెప్పారు. స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ నాగనబోయిన నాగేశ్వరరావు ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులందరినీ ఉచిత రీతిన సత్కరించారు. గుర్తింపు కార్డులు అందజేశారు.

# బోయమెకానిక్ ల కష్టాలు

**⇨అధికారులందరికీ బోరు మెకానిక్ లు అంటే చిన్న చూపే**

**⇨ఏ కార్యక్రమం జరిగినా వీరికి గొడ్డి చాకిరి తప్పదు**

**⇨30 సంవత్సరాలుగా థర్డ్ పార్టీ నుండే వేతనాల చెల్లింపు**

**⇨కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశాభావం**



**పద్మనాభం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల కేంద్రంలో ఏ కార్యక్రమం జరిగినా మండలంలో ఉన్న బోరు మెకానిక్ లకు గొడ్డు చాకిరి తప్పడం లేదు. ఏ ప్రభుత్వ కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించిన ఈ బోరు మెకానిక్ లను అధికారులు అన్ని విధాలుగా వాడేస్తున్నారు. అధికారులందరికీ బోరు మెకానిక్ లు అంటే చిన్న చూపే!! మండల కేంద్రంలో పనిచేస్తున్న చాలామంది అధికారులకు ఏ అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఈ బోరు మెకానిక్ లు. ఏ జిల్లా స్థాయి అధికారి వచ్చిన బోరు మెకానికులకు గొడ్డు చాకిరి తప్పడం లేదు. వాళ్లకు భోజనాల ఏర్పాటునుండి తిరిగి వెళ్లే వరకు రాచ మర్యాదలు చేయటం కోసం ఈ బోరు మెకానికులనే అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. అధికారుల దగ్గర మెప్పు పొందడం కోసం బోరు మెకానికులకు గొడ్డు చాకిరి తప్పడం లేదు.

**మాట వినకపోతే వేతనాలు ఆపేస్తారనే భయం!!**

మండలంలో సుమారు 800 మంచి నీళ్ల బోర్లు ఉన్నప్పటికీ మండలంలో ఉన్నది ముగ్గురే బోరు మెకానిక్ లు. ఎండాకాలం వచ్చిందంటే ఈ బోరు మెకానికులు చేసే పని రెండింతలకు పెరుగుతుంది. వీళ్లు సమయానికి స్పందించకపోతే చాలా గ్రామాలలో మంచినీళ్ల కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. గ్రామాలలో మంచినీళ్ల సమస్య రాకుండా బోరు మరమ్మత్తులనే చేస్తారా? లేదంటే ఒకవైపు అధికారులు చెబుతున్న వీళ్లకు సంబంధంలేని ఈ గొడ్డు చాకిరినే చేస్తారా? పని ఒత్తిడి ఎక్కువగా ఉండి అధికారులు చెప్పిన మాట వినకపోతే వేతనాలు నిలిపివేస్తారేమో అని ఒకవైపు, లేదా వీళ్ళ వేతనాలు కోసం బిల్లును పెట్టడంలో ఆలస్యం జరుగుతుందనే భయాలతో వీళ్లు బ్రతుకుతున్నారు.



**వేతనాలు ఎప్పుడు పడతాయో కూడా తెలియని పరిస్థితి!!**

ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ పనిచేస్తున్న బోరు మెకానికులకు వేతనాలు ఎప్పుడు పడతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. చాలా సందర్భాలలో వీళ్ళకు నాలుగు నెలలుగా జీతాలు అందని పరిస్థితి కూడా ఉంది. బోరు మెకానికులుగా తక్కువ జీతానికి పని చేస్తున్నప్పటికీ, వీళ్ళకు సమయానికి జీతాలు రాకపోవడంతో అప్పులు చేసుకుంటూ బతుకులను నెట్టుకొస్తున్నారు. అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ లకు జీతాలు సమయానికి అందించడమే కాకుండా, వాళ్లకు గౌరవప్రదమైన వేతనాలు అందుతున్నాయి. కానీ ఈ బోరు మెకానికల్ కు మాత్రం వేతనాలు సమయానికి అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**థర్డ్ పార్టీ ద్వారా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలి!!**

సుమారు 30 సంవత్సరాలుగా థర్డ్ పార్టీ ద్వారానే బోరు మెకానికులకు వేతనాలు చెల్లించడం జరుగుతుంది. కొన్ని శాఖలలో ఇన్ని సంవత్సరాల సీనియార్టీ ఉంటే వాళ్ల ఉద్యోగాలు రెగ్యులర్ అయ్యేవని, కేవలం ఈ శాకలో మాత్రమే రెగ్యులర్ అయ్యే పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్నట్లు చర్చించుకుంటున్నారు. కనీసం బోరు మెకానికల్ ను రెగ్యులర్ చేయకపోయినా పర్వాలేదు కానీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా నైనా కూటమి ప్రభుత్వం గుర్తిస్తే సంతోషిస్తామని బోరు మెకానికులు వేడుకుంటున్నారు.




# మహిళ శక్తి సమాజ శక్తికి పునాది

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం అనకాపల్లి ఎన్.టి.ఆర్. ఆసుపత్రి ఎదుట డి.ఎ.సి. ఆవరణలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న "స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"లో భాగంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సేవలను రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా హాజరు అయిన మహిళలతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయి అని ఆరా తీశారు.అదే విధంగా స్థానిక వైద్యులతో మాట్లాడి, అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ మరియు అందజేస్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ మాట్లాడుతు ప్రతి మహిళ ఆరోగ్యం కాపాడటం ద్వారానే "వైబ్రంట్ భారత్" సాధ్యమని ఆయన అన్నారు.కార్యక్రమం అనంతరం ఎంపీ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందించే ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. హైమావతి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కృష్ణారావు, డిఐఒ డా. చంద్రశేఖర్ దేవ్, ఎపిఎంఒ డా. జె. ప్రశాంతి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బల్క్ డ్రగ్స్ వద్దంటూ నినాదాలు...

**- హోంమంత్రి అనిత స్పష్టమైన హామి ఇవ్వాలని డిమాండ్**



నక్కపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:గత 16 రోజులుగా రాజయ్య పేటలో బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేపడుతున్నారు. మత్స్యకారులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి రాష్ట్ర హెూంమంత్రి అనిత సోమవారం విచ్చేసారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ రాజయ్య పేట చేపడుతున్న బల్క్ డ్రగ్స్ పార్కు విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, అన్ని పార్టీల నాయకులు ప్రజలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. రాజయ్యపేట మత్స్యకారులు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. దీంతో మత్స్యకారులకు మంత్రి స్పష్టమైన హామి ఇవ్వలేదంటూ, మంత్రి తిరిగి వెళ్తుతుండగా మత్స్యకారులు, గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి, బల్క్ డ్రగ్స్ తక్షణమే రద్దు చేయాలని వ్యతిరేకంగా నినాదాలు చేస్తు మంత్రి కాన్యాయని అడుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రికత్త వాతావరణానికి చోటు చేసుకుంది. పోలీసులు మత్స్యకారుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు అక్కడ నుండి గ్రామస్తులు, మత్స్యకారులు వెళ్లగొట్టే ప్రయత్నంగా చేయగా మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ రద్దు చేయలంటూ లేని పక్షంలో మరింత ఉదృతం చేస్తామని రోడ్డు మీద బైఠాయించారు. హెూంమంత్రి బల్క్ డ్రగ్స్ పార్కు స్పష్టమైన హామి ఇవ్వాలని బల్క్ డ్రగ్స్ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. హెూంమంత్రి కాన్వాయ్ దిగి బల్క్ డ్రగ్స్ పార్కు మత్స్యకారులు చేపడుతున్న నిరసన ప్రభుత్వ దృష్టి తీసుకువెళ్లతానని, అప్పటి వరకు బల్క్ డ్రగ్స్ పార్కు పనులు ఆపాలని అధికారులను ఆదేశించారు.

## జీఎస్టీ 2.0 అవగాహన పెంపొందించుకోవాలి



రావికమతం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పై అవగాహన పెంపొందించుకోవాలని ఎండిఓ మహేష్, తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం అంగన్వాడీ సిబ్బంది వెలుగు సిబ్బందితో వీరు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎస్టి 2.0 వలన సామాన్యులు ఉపయోగించే పాలు ప్యాకెట్ నుంచి మధ్యతరగతి ఉపయోగించే కారుల వరకు ట్యాక్స్ తగ్గించిందన్నారు. ఈ తగ్గింపు వినియోగదారులకు తెలియజేయాలని కోరారు. తగ్గిన జిఎస్టి ధరల కన్నా ఎక్కువ ధరలకు వ్యాపారులు అమ్మిన ఎడల సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్. అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 29, మేజర్‌న్యూస్: అర్జీదారుని సమస్యకు సకాలంలో సరియైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అధికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. పరిష్కరించకలిగిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని అర్జీలగూర్చి అందుకు గల కారణాలు ధరఖాస్తుదారునికి వివరంగా తెలియజేయాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన ధరఖాస్తులను వెంటనే వారికి పంపించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ వి ఆర్ ఎస్ లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ-స్వశక్తి పరివార్ అభియాన్ శిబిరం

**- మహిళలకు శ్రీమంతాలు కార్యక్రమంలో మహిళలను సత్కరించిన స్పీకర్ అయ్యన్న**

నర్సీపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ-స్వశక్తి పరివార్ అభియాన్ శిబిరం ఎంతో దోహదపడుతోందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు.

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య శిబిరాన్ని స్పీకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా మహిళలు ఆరోగ్య సంరక్షణ పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ శిబిరం ద్వారా మహిళలు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు ఇటువంటి పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల పుట్టే శిశువులు ఆరోగ్యంగా పుట్టకపోవడమే ప్రధాన సమస్య అని ఆయన అన్నారు. అందువల్ల తప్పనిసరిగా ఈ పరీక్షలు చేయించుకోవాలని, దీనికి సంబంధించిన ప్రచారం గ్రామాల్లో ఆశా వర్కర్ల ద్వారా జరిగేలా చూడాలని సూచించారు.

మహిళల్లో అనారోగ్యాన్ని గుర్తించిన వారికి ప్రత్యేక చికిత్స అందించేందుకు విశాఖపట్నం కేజీహెచ్‌లో ప్రత్యేక వసతులు కల్పించామని



స్పీకర్ వివరించారు. అలాగే ఆయుష్మాన్-వయోవందన కార్డు ద్వారా 70 ఏళ్ల పైబడిన వారికి సంవత్సరానికి రూ.5 లక్షల విలువైన వైద్య సేవలు, పెన్షన్ పొందే అవకాశం ఉందని తెలిపారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రూ.2 కోట్లు 10 లక్షలు రూపాయలతో బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్మించనున్నట్లు స్పీకర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి నమోదులో జాప్యం జరుగుతోందని తెలుసుకున్న ఆయన అదనంగా మూడు కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, ఆర్డిఓ వి వి రమణ, ఎమ్మార్వో రామారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, సూపరింటెండెంట్ సుధాశారద, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , జడ్పిటిసి రమణమ్మ,. డాక్టర్ మద్దు రమణ, డాక్టర్ ఇందిరాదేవి. ఐసిడిఎస్ పిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సోమవారం పంపిణీ చేశారు.33 మంది లబ్ధిదారులకు రూ.25,55,543 చెక్కులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎంపీ సి.ఎం. రమేష్ అందజేయగా వారు తమను ఆర్థికంగా ఆదుకోవడానికి సహాయం చేసిన ఎంపీ రమేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కష్టకాలంలో ఆదుకున్న ఆపద్బాంధవులు అంటూ మేము ఎల్లప్పటికీ మీకు రుణపడి ఉంటాం అంటూ బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు , పీలా గోవింద్ సత్యనారాయణ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్ మరియు కూటమి నాయకులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షం



### వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్). గుమ్మలక్ష్మీపురం మండలం, పి. ఆమిటీ జంక్షన్లో సోమవారం సాయంత్రం పడిన వర్షం, గాలికి భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో పార్వతీపురం నుండి గుమ్మలక్ష్మీపురం, గుమ్మలక్ష్మీపురం నుండి పార్వతిపురం వైపు వెళ్లేందుకు ద్విచక్ర వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు రోడ్డుకు ఇరువైపులా దారి లేకపోవడంతో నిలిచిపోయాయి. పార్వతీపురం వైపు వెళ్తున్న ద్విచక్ర దారిని వాహనంపై భారీ వృక్షం పడిపోయిన కారణంగా ద్విచక్ర వాహనం పాడైపోయిందని తెలిసింది. ఈ మేరకు సుమారు రెండు గంటలపాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం

### – రెవిన్యూ, సంక్షేమ అభివృద్ధి సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్సులు – పార్వతీపురం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం,సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ వారం నుంచి రెవిన్యూ, సంక్షేమ–అభివృద్ధి సమస్యలపై వేర్వేరుగా ప్రత్యేక గ్రీవెన్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ మరియు సంక్షేమం – అభివృద్ధి రెండు విభాగాలుగా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కలెక్టరుతో పాటు సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఎస్డీసీలు పి. ధర్మచంద్రారెడ్డి, ఎస్.దిలీప్ చక్రవర్తి, డిఆర్డిఏ, డ్వామా పీడీలు ఎం.సుధారాణి,కె.రామచంద్రరావులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. కార్యాలయాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిఎం అవార్డుల కొరకు మీ శాఖల్లో సాధించిన లక్ష్యాలను తెలియజేయాలని అన్నారు. ప్రతీ ఇంటికి ఒక జీవన భృతి చూపించాలని, అన్ని మండలాల అధికారులు అభివృద్ధికి చేపడుతున్న ప్రతీ కార్యక్రమాన్ని ప్రజలందరికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. చాలా గ్రామాల్లో ఆక్రమణలపై ఫిర్యాదులు అందుతున్నాయని, సంబంధిత అధికారులు సకాలంలో పర్యవేక్షించకపోవడంతో ఇటువంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఈరోజు విషయమై పంచాయతీ సెక్రటరీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే అక్రమాలు నిరోదించే దిశగా చర్యలు చేపట్టాలని, నోటీసులు జారీచేసే సమయంలో రెవిన్యూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంపిడిఓలు అజెండా వేసుకొని చేర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని తేల్చిచెప్పారు. పీజీఆర్ఎస్ కు అందిన వినతుల్లో కొన్ని ఇలా.. జిల్లా నుంచి నార్త్ జోన్ క్రికెట్ టోర్నమెంటుకి ఎంపికైన క్రీడాకారులకు కలర్ దుస్తులు ఇప్పించాలని, అలాగే టోర్నమెంటుకు వెళ్లి వచ్చుటకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరుతూ భామిని మండలం నేరడి –బి గ్రామానికి చెందిన కె.శ్రీను, తదితరులు జిల్లా కలెక్టరుకు దరఖాస్తును అందజేశారు. పాచిపెంట మండలం మాతుమూరు నుంచి పూతికవలస జంక్షన్ వరకు గల రహదారి సరిగా లేనందున ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రజల సౌకర్యార్థం రహదారి మరమ్మతులను చేపట్టాలని డి.ఆనందకుమార్ తదితరులు వినతి పత్రం అందజేశారు.గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇల్లు మంజూరు చేయాలని బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఎం.సాహితి అర్జీని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెదగిరిజనుల ఆకలి తీర్చేందుకు ఏజెన్సీలో అన్న క్యాంటీన్ : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ





**సీతంపేట సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గ పరిధిలో గల సీతంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో సీతంపేట మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు పేద గిరిజనులకు మరియు వైద్యం కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం వారిచే రూ.61.00 లక్షల రూపాలతో మంజూరు చేయించిన "అన్న క్యాంటీన్"ను సోమవారం పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున అన్న క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేయగా, పాలకొండ నగర పంచాయతీలో గల "అన్న క్యాంటీన్""కు అదనంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, గిరిజన సౌకర్యార్థం అదనంగా మరొక అన్న కేంటీన్ మంజూరు చేయమని కోరగా, సీతంపేటమండల కేంద్రంలో శంకుస్థాపన అన్న క్యాంటీన్ పెద్దలు మంజూరు చేశారని ఎమ్మెల్యే నిమ్మక చెప్పారు. ఈ సందర్భం లో గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు ఉప ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి రామ కృష్ణ,బిజెపి ఇంచార్జి జి రావణమ్మ జనసేన నియోజకవర్గం ఇంచార్జి నిబ్రం, ఐటీడీ ఏ టీడీపీ కోఆర్డినేటర్ ఇ పవన్, ప్రసాద్, ప్రకాష్ రంగనాథ్, సోను తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జయకృష్ణ స్థానికులు దుస్సాలువుతో సత్కరించారు.

### పంచాయతీలు సంపద కేంద్రాల నుండి

## ఆదాయం సమకూర్చుకోవాలి

**ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**

**దళాయివలసలో సంపద కేంద్రంను పరిశీలించిన అధికారులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయమును సమకూర్చుకోవాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని దళాయివలస గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు.ఈసంద ర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడు తూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మా ణం చేపట్టడం జరిగిందన్నారు.గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాలని తెలిపారు.ఈపరిశీలనలో ఈవోపిఆర్డి ఎల్.గోపాలరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చెయ్యండి

### – సర్వసభ్య సమావేశంలో గిరిజన సర్పంచ్లు మొర




**పాచిపెంట, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** మండలంలో గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా పాడవడంతో బీటీ రోడ్లు మంజూరు చేయాలని గిరిజన సర్పంచులు వేడుకొన్నారు. మండల కేంద్రంలో సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి వి జ పాత్రో ఆధ్వర్యంలో ఎంపీపీ బి ప్రమీల అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో మాతుమూరు జంక్షన్ నుండి కన్నయ్యవలస వరకూ, పద్మాపురం జంక్షన్ నుండి కుంతాం బడేవలస గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా పాడవడంతో గిరిజనులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలం వచ్చిందంటే మైదాన ప్రాంతాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నామని తక్షణమే ఈ రహదారులను ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని, బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని గిరిజన సర్పంచులు సర్వసభ్య సమావేశంలో అధికారులకు విన్నవించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాలకు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండడంతో ఆయా పంచాయితీ సర్పంచులు అధికారులకు తెలియజేయడం జరిగినది. సభ్యులు సమస్యను తెలియజేసిన వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ స్పందించి త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను సందర్శించి త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అని తెలిపారు. అలాగే మండలంలో యూరియా కొరత ఎక్కువగా ఉందని స్థానిక ఎంపిటిసి దండి ఏడుకొండలరావు సమావేశంలో తెలపడం జరిగింది. యూరియా సమస్యను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆయన కోరారు. యూరియా కొరతకు సంబంధించి ఏవో కొల్లి తిరుపతిరావు సమాధానం ఇస్తూ మండలంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ సంబంధించి అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వానికి ప్రతినిధులు పంపించినట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ తెలిపారు. అలాగే పాచిపెంట గురు నాయుడుపేట సబ్ స్టేషన్లు సంబంధించి 33 కెవి విద్యుత్తు లైన్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏ ఈ అన్నారు. ప్రస్తుతానికి మండలంలో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉండటంతో కొత్తగా 33 కెవి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తే విద్యుత్ కోత సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. గుడ్ నైట్ పేట సబ్ స్టేషన్ పరిధిలో పాంచాలి మోసూరు తదితర గ్రామాలలో విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉంటుందని పాంచాలి సర్పంచ్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ సమావేశంలో తెలిపారు. లోవోల్టేజ్ సంస్థను తక్షణమే పరిష్కరించే విధంగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వివిధ శాఖల యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ మీసాల నారాయణమ్మ, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగర్తలతోనే గుండె జబ్బులు నియంత్రణ

## – హృద్రోగ సమస్యలపై అవగాహన అవసరం – జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అభినయ్




**బొబ్బిలి, సెప్టెంబర్,29: మేజర్ న్యూస్ :** ముందస్తు జాగర్తలతోనే గుండె సంబంధిత వ్యాధులను నియంత్రణ చేయవచ్చని అందుకు హృద్రోగ సమస్యలపై అవగాహన అవసరమని ప్రముఖ జనరల్ ఫిజిషియన్ ఎన్ అర్ ఐ హాస్పిటల్ రెసిడెంట్ వైద్యులు డాక్టర్ అభినయ్ అన్నారు. సోమవారం ప్రపంచ హృదయదినోత్సవ నేపథ్యంలో కారుణ్య ఫౌండేషన్ ,రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గుండె సంబంధిత జబ్బులు తీసుకోవలసిన జాగర్తలపై సామాజిక అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొన్న డాక్టర్ అభినయ్ మాట్లాడుతూ చిన్న వయసు కలవారు కూడా గుండె జబ్బులు బారిన పడి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే విషయం అని అన్నారు. వయస్సుతో సంభందం లేకుండా గుండె జబ్బులు బారిన పడుతున్నారని అన్నారు. క్రమబద్ధమైన జీవలశైలి లేకపోవటం, అధిక వత్తిడికి గురికావడం గుండె జబ్బులు బారిన పడుతున్నారన్నారు. ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం, శారీరక శ్రమ లేకపోవటం, వీటికి తోడు ఊబకాయం, మధుమేహం, బి పి ల బారిన పడటం కూడా గుండె జబ్బులు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వితిబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఛాతి బరువు లేక నొప్పి,శ్వాస అందకపోవటం,చెమట పట్టటం, తలతిరగటం ఎడమ చేతికి లేక యెడమ వైపు వెనుక భాగానికి గొంతు భాగానికి నొప్పి పాకినట్లు అనిపిస్తే దాన్ని గుండె నొప్పిగానే భావించి సమీప డాక్టర్ వద్దకు వెళ్లాలని ,అశ్రద్ధ చేస్తే ప్రాణం పోతుందని అన్నారు. యూపీ హెచ్ కేంద్రం డాక్టర్ సాయి కుమార్ మాట్లాడుతూ గుండె పోటును, నాళాల్లో కొవ్వు పేరుకుపోవటం ,భవిష్యత్ లో గుండె పోటు వస్తుందో రాదో ముందస్తుగానే గుర్తించే పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఈ సి జి ప్రతి రెండు సంవత్సరాలకు కార్డియాక్ సిటీ స్కాన్ తీసుకోవాలని తద్వారా కారోనరీ కాల్షియం స్కోర్ తెలుస్తుందని తద్వారా గుండె పోటును ముందుగానే గుర్తుంచి నియంత్రణ చేయొచ్చన్నారు. కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ క్రమబద్ధ జీవన విధానం, వ్యాయామం, నడక ,ఒత్తిడి కి దూరం గా ఉంటే గుండె జబ్బులు బెడద ఉండదని గుండె భద్రంగా ఉంటుందని అన్నారు అనంతరం హాజరైన వారందరికీ పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారుణ్య ,రోటరీ సభ్యులు ఎన్ అర్ ఐ సి ఈ ఓ సింద్రీ శ్రీనివాసన్ , కె రామ కృష్ణ, ఏ చిన్నా రావు, సోమేశ్వర రావు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా "స్వస్థ్ నారీ-స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం



బాడంగి, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్) : మండలంలోని ఆనవరం గ్రామంలో బాడంగి అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ వరహాలమ్మ ఆధ్వర్యంలో రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఎ. శ్రీదేవి నిర్వహణలో, గ్రామ సర్పంచ్ వాకాడ వెంకట నాయుడు పర్యవేక్షణలోసోమవారం "స్వస్థ్ నారీ %-% స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిఓ వరహాలమ్మ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. స్టాళ్లలో ప్రదర్శించిన పోషకాహార పదార్థాల వినియోగం ద్వారా అనీమియా వంటి సమస్యలు నివారించవచ్చని వివరించారు. అలాగే శిశువులకు, చిన్న పిల్లలకు అందించవలసిన సరైన ఆహారపు విధానాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. వాడాడ పీహెచ్సీ వైద్యులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారుఈ కార్యక్రమంలో వారి తో పాటు హెచ్ వి నిర్మల దేవి,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన కాళికాదేవి అమ్మవారు





పూసపాటిరేగ, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని వైభవంగా ఆధ్యాత్మికంగా కొనసాగుతూనే ఉన్నాయి. దుర్గమ్మ తల్లి సరస్వతీ దేవి రూపంలో సోమవారం దర్శనము ఇవ్వడంతో విద్యార్థులు, పిల్లలు, భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేందుకు పోటీపడ్డారు. కుమిలి ద్వాదశ దేవాలయంలో వేయించుకున్న కాళికాదేవి అమ్మవారికి పాలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరణతో పాటు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక హెూమాలను నిర్వహించారు. విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. లలితా సహస్రనామాలతో పాటు అమ్మవారికి 33 రకాల స్వీట్లతో కావిడల ద్వారా సారి ను భక్తులు సమర్పించారు. పూసపాటిరేగ దుర్గాదేవి ఆలయంలో దుర్గమ్మకు కుంకుమ పూజలతో పాటు చిన్నపిల్లలు విద్యార్థులచే పుస్తకాలంకరణ రూపంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పేరాపురం దుర్గా భవాని పీఠంలో దుర్గమ్మ తల్లిని సోమవారం సరస్వతి దేవి రూపంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక మంది విద్యార్థులు పాల్గొనడంతో విద్యార్థులకు జ్ఞానాన్ని సిద్ధిబుద్ధులను ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. గుండపు రెడ్డి పాలెం భవానీ పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలతో పాటు విద్యార్థులు భక్తులచే అమ్మవారు జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొప్పెర్ల భవాని పీఠం ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక కుంకుమ పూజలతో పాటు సరస్వతి దేవి అలంకరణలో విద్యార్థినిచే ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## పర్యావరణ రహితంగా హరితహారంగా కొవ్వాడక మణిహారం





పూసపాటిరేగ, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: పంచాయతీని పర్యావరణ రహితంగా తీర్చిదిద్దేందుకు ఆ సర్పంచ్ రీతిలో విభిన్న ఆలోచనతో ముందుకొచ్చారు. ఇప్పటికే సురక్షిత జలాలతో పాటు మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలతో కోట్ల రఘు సంప సొమ్మును వెచ్చించి ప్రజల మనసును దోచుకున్న తరుణంలో తాజాగా తన పంచాయతీ అయినా కొవ్వాడకు రూ.10 లక్షల వ్యయంతో వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ రహిత పంచాయితీగా కోట్ల రఘు ఎనలేని అభివృద్ధిని చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా పంచాయతీ ని పచ్చదనంతో హరితహారం గా, మార్చాలన్నది జనసేన నేత, సర్పంచ్ కోట్ల రఘు దృఢ సంకల్పంగా మారింది. గత హుదూద్ తుఫాన్ లో ప్రకృతి విధ్వంసకరంగా మారడంతో అప్పట్లో ప్రపంచ బ్యాంకు బృందాలతో పాటు దేశాధికార బృందాలు కూడా కొవ్వాడ పంచాయతీని సందర్శించారు. అప్పటికే కోట్ల పంచాయతీకి చేస్తున్న అభివృద్ధిని ఆ బృందాలుకు వివరించడం కూడా జరిగింది. అప్పటికి సర్పంచ్ కాకపోయినప్పటికీ రఘు రుద్ర భూమితో పాటు ఇంటింటి కులాయిలను తన సొంత సొమ్మును వెచ్చించి ప్రజల మనసును దోచుకున్నారు. తర్వాత కూడా రఘు యువజన సేవా పేరు మీద పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తర్వాత ప్రజల అభీష్టం మేరకు పంచాయతీ పగ్గాలు చేపట్టడం తర్వాత కూడా పంచాయితీని తన సొంత సొమ్ము వెచ్చించి క్రీడాకారుల కోసం మినీ స్టేడియం తో పాటు, పంచాయతీలో ఏడు జాతులకు చెందిన ఏడు స్మశాన వాటికలు, పంచాయితీ పొలిమేరలో ఉన్న గ్రామాలకు భారీ రహదారులను అనుసంధానం చేసి రఘు బల అనిపించారు తాజాగా రూ.10 లక్షల వ్యయంతో హరితహారంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. కడియం నుంచి కోలో కర్పస్, రాయల్ ఫామ్, పికో ఫామ్, గోల్డ్ మిర్చి, గ్రీన్ మిర్చి, ఆర్కే ఫామ్ వంటి అత్యంత ఖరీదైన మొక్కలను పంచాయితీకి తీసుకువచ్చి పంచాయతీలో ఉన్న పబ్లిక్ ప్రైవేట్ స్థలాలతో పాటు స్మశాన వాటికలు రహదారులకు ఇరువైపులా వేసేందుకు కోట్ల భారీ ప్రణాళికనే సిద్ధం చేశారు. ఆరోగ్యపరంగా పంచాయతీని ఇప్పటికే మినరల్ వాటర్ ప్లాంట్ ను తన సొంత సొమ్ముతో వెచ్చించి ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న రఘు తాజాగా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మొక్కలను పెంచేందుకు శ్రీకారం చుడుతున్న రఘుకు పంచాయతీ ప్రజలతో పాటు పంచాయతీ పాలకవర్గం, రఘు యువసేన సభ్యులు హర్షతి రేఖాలను వ్యక్తం చేస్తున్నారు.

## బుడా చైర్మన్ పదవి కాలం పొడిగింపు పట్ల టిడిపి శ్రేణులు హర్షం



బాడంగి,సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ : బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్ పదవి కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో రెండేళ్లపాటు పొడిగించింది. గతేడాది నవంబర్ 12న బుడా చైర్మన్‌గా మాజి ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన పదవి కాలం జీఓ నంబర్ 892 ద్వారా ప్రభుత్వం అధికారికంగా మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బుడా చైర్మన్ పదవిలో తెంటు లక్ష్మునాయుడు మరో రెండేళ్లు కొనసాగనుండగా, స్థానిక టీడీపీ నాయకులు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు, పాల్తేరు, బాడంగి పిఏసిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు, ఎల్. సత్యం, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, రైతుల జట్టు ఎఫ్ పి ఓ ఎల్ ఈశ్వరరావు, బొత్స ఆదినారాయణ, బాడంగి గ్రామ ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ కంది రమేష్, అడ్వకేట్ గుణుపూరు స్వామినాయుడు, జి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు మండలంలో గల వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## బాడాం, గోపన్నవలస బాలబడి విద్యార్థులతో దసరా వేడుకలు.!



మెరకముడిదాం సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్. మండలంలో గల బాడాం, గోపన్నవలస గ్రామాల్లో బాలబడి విద్యార్థులతో దసరా వేడుకను తెలుగు అధ్యాపకుడు మరడాన. సత్యారావు సోమవారం ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచిని సాధించే విజయాన్ని పురస్కరించుకొని ఈ దసరా సవన్నవ రాత్రులు వేడుకలు తొమ్మిది రోజులు జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తోంది. ఈ తొమ్మిది రోజుల్లో మొదట మూడు రోజులు పార్వతీ దేవి గానూ, రెండవ మూడు రోజులు మహాలక్ష్మి గానూ, చివరి మూడు రోజులు మహా సరస్వతి గానూ, దేవి అవతార మిస్తారు. ఈ సందర్భంగా గోపన్నవలస హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు మరడాన. సత్యారావు మాట్లాడుతూ ఈ దసరా వేడుకలును బాలబడి సంస్థ నుండి బాలబడి విద్యార్థులు ప్రతి సంవత్సరం పాల్గొనడం జరుగుతుందన్నారు. అలాగే గడిచిన 25 –30 సంవత్సరాల క్రింద విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలసి తల్లిదండ్రులు ఇంటి వద్దకు దసరా పాటల పాడుకుంటూ "పప్పు బెల్లం" అడిగేవారని, ఆ కానుకలతో విద్యార్థుల అందరికీ పప్పు బెల్లం కొని విద్యార్థుల అందరికీ ఉపాధ్యాయులు పంచేవారని అన్నారు .అలనాటి కళ అంతరించి పోకుండా, కళలపై మక్కువతో ప్రాచీన కళలకు గుర్తుగా మన సత్యారావు మాస్టారు విద్యార్థులు తో దసరా వేడుకలు ఉట్టిపడేటట్లు వేషధారణలు వేయించి అలరింపజేశారు. ఈ కళకు వచ్చే కానుకలతో అప్పట్లో విద్యార్థులుకు, ఆనందంగా పౌష్టికాహారం లోపం తీరేదన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అలనాటి దసరా ఉత్సవాన్ని నేటి విద్యార్థులకు తెలియపరి చేందుకు ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు . పాఠశాలలో అన్ని రకాల పండగల యొక్క విశిష్టతలు తెలిపే విధంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు, కలల యందు నేటితరం విద్యార్థులకు మక్కువ కలుగుతోందని అన్నారు సత్యారావు మాస్టారు అన్నారు.. ఈ కార్యక్రమంలో బాలబడి ఉపాధ్యాయులు రెడ్డి. సుధా, శనపతి లక్ష్మి, లతా, జమ్మూ సత్యన్నారాయణ, రవణమ్మ, అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట : మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకప్రియ





మెంటాడ, మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని డాక్టర్ లోకప్రియ అన్నారు. శుక్రవారం మెంటాడ మండలం లో జి.టి.పేటగ్రామంలో స్వస్థనారీ స్వసక్తి పరివార్ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి ఎల్.ముత్యాలునాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.

మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకప్రియ మాట్లాడుతూ ఈ శిబిరంలో వచ్చిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి గుర్తించిన వ్యాధులకు సంబంధించిన మందులు అందజేయడం జరిగింది. రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సరు గర్భాశయ క్యాన్సరు స్కానింగ్ పోషణ అభియాన్ ఈట్ రైట్ సదుపాయాలు తల్లి బిడ్డ సేవలు వయోవృద్ధులుఆరోగ్య పరిక్షలు క్షయవ్యాధి స్కానింగ్ మానసిక వైద్య సేవలు ఆయూష్ వైద్య సదుపాయాలు వంటివి వివిధ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించామన్నారు.

అవసరమైన వారికి తగిన వైద్య సేవలందించేందుకు సిఫారసు చేశామన్నారు. బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సత్యనారాయణ మాజీ ఉప సర్పంచ్ టిడిపి పార్టీ నాయకులు చొక్కాకు సన్యాసి నాయుడు ఏఎన్ఎం పార్వతి ఎం.ఎల్.హెచ్.పి ఫీల్డ్ అసిస్టెంట్ ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు హెల్త్ అసిస్టెంట్ ఆసుపత్రి సిబ్బంది గ్రామ ప్రజలు మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వస్తు సేవల పన్ను తగ్గింపుపై విస్తృత ప్రచారం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను (జి ఎస్ టి) తగ్గింపుపై గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నా రు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం సూపర్ జీఎస్ టి... సూపర్ సేవింగ్స్ కు సంబంధించిన బ్యానర్లను ఆవిష్క రించారు.అదే విధంగా కొంకడివరం గ్రామ పంచాయతీలో ప్రతీ కుటుంబా నికి కలిగే లబ్దిపై ప్రజలకు వివరించా రు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ వచ్చే నెల 19వ తేదీ వరకు మండలంలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అవగాహన సద స్సులను పగడ్బందీగా నిర్వహించేం దుకు ప్రత్యేకంగా నియమించిన మండల స్థాయి అధికారులు కార్య క్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. జీ ఎస్ టి 2.%ూ% కింద ప్రజలకు కలిగే ప్రయోజనాల అవగాహన కార్యక్ర మాల నిర్వహణపై ప్రజలు వినియో గించే నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఏమేర లబ్ది చేకూరనుందో ప్రతీ కుటుంబానికి తెలియ జేస్తు న్నామన్నారు.ఇందుకు ప్రభుత్వం నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఇందులో భాగంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు పేరుతో నిత్యావసర సరుకులు, మందులు, విద్య, స్టేషనరి, వస్త్రాలు, క్రీడా సామాగ్రి, రవాణా కొనుగోళ్ల ద్వారా కలిగే లబ్దిని గ్రామస్థాయిలో ఎస్.హెచ్.జి మహిళలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితర అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు.అక్టోబర్ 7న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పేర్కొన్నారు.10, 13న వ్యాపార వేత్తలతో సెమినార్లు, స్వదేశీ వస్తువులపై ప్రదర్శన, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు నిర్వహిం చనున్నామని పేర్కొన్నారు. అక్టోబర్ 14న భవన నిర్మాణ సామాగ్రి, కాంట్రాక్టర్లకు కలిగే ప్రయోజనాలపై ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమా లు చేపట్టనున్న మన్నారు.15న పర్యాటకం,ఆతిధ్యాలపై కలిగే లబ్దిపై సాండ్ ఆర్ట్, వివిధ శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా పర్యాటకులకు అవగాహన కలిగిం చాలని చెప్పారు.

## పౌష్టికాహారం మహిళల ఆరోగ్యం



రామభద్రపురం, సెప్టెంబరు 29 (. మేజర్ న్యూస్ మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ వరహాలమ్మ తెలిపారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలో సోమవారం స్వస్థ్నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సోమవారం సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ముఖ్యంగా కుటుంబంలో ఉన్న మహిళ ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, బాలింతలకు, చిన్న పిల్లలకు శ్రేష్ఠమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే చిన్న పిల్లలు రక్తహీనతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, సర్పంచ్ అప్పికొండ అనూరాధ, రావ భద్రపురం పీహెచ్సీ వైద్యాధికారి దిలీప్కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో దుర్గాదేవికి విశేష పూజలు



**రామభద్రపురం, సెప్టెంబరు 29 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని సాయినగర్ లో వేంచేసి ఉన్న దుర్గామాతకు సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు పసుపుకుంకుమలతో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బాదంపూడి విశ్వేశ్వరశర్మ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిషేకాలు కూడా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు విద్యాసాగర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవ పక్వాడ్‌లో ఆసుపత్రిలో ఉచిత భోజన పంపిణీ



**చీపురుపల్లి సెప్టెంబర్ 29 మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ్ లో భాగంగా గుర్ల మండల బీజేపీ అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు సోమవారం మధ్యాహ్న భోజన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ పాల్గొని రోగులను పరామర్శించి ఆహార పంపిణీని చేశారు. అనంతరం వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ , జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, అప్పారావు, జానకి, సేవా పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ వై స్మిత, బీజేపీ చీపురుపల్లి కన్వీనర్ ఎస్ డి ఎల్ ఎన్ రాజు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పిలి నీలకంఠం, చీపురుపల్లి మండలాధ్యక్షుడు హిమంది వెంకటరావు, మండల ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కింతాడ ప్రదీప్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శుల హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 29: మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అవుతామని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల ఐక్యవేదిక ప్రతినిధులు హెచ్చరించారు. ఈ మేరకు విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సచివాలయాల కార్యదర్శులు సోమవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్, కలెక్టరేట్ లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ నిరసనను తెలియజేస్తూనే అక్టోబర్ ఒకటో తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో యథావిధిగా పాల్గొంటామని చెప్పారు. అలాగే అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అయినప్పటికీ ప్రతిరోజూ సచివాలయం పని వేళల్లో అందుబాటులో ఉంటామని తెలిపారు. సచివాలయం ఉద్యోగుల ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా ఇంటింటికి వెళ్లి సర్వే చేసే విధుల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర డోర్ టు డోర్ సేవలను పూర్తిగా తొలగించాలని చెప్పారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను, విధులను నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వాలంటీర్ సేవలు అప్పగించడం బాధాకరమని తెలిపారు. ఇంటింటి సర్వే బాధ్యతలు తొలగించడం తోపాటు ఇతర డిమాండ్లను పరిష్కరిస్తామని అధికారిక ప్రకటన వెలువడే వరకు కార్యాచరణ కొనసాగుతుందని జెఏసి ప్రతినిధులు స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన గరుగుబిల్లి టిడిపి మండల పార్టీ నూతన అధ్యక్షులు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్) :** గరుగుబిల్లి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన మరడన నారాయణస్వామి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని సోమవారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనముగా నియమింపబడిన గరుగుబిల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణస్వామిని ఎమ్మెల్యే శాలువ కప్పి సత్కరించారు. మండలంలో ఉన్న వివిధ హోదాలో ఉన్న నాయకులను, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల నాయకులు మరడన తవిటి నాయుడు, ముదిలి బాబు విజయంకుశం, కోట సుమన్, పూర్ణచంద్రరావు, జగదీష్ ఉన్నారు.

## జోగి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్) :** జియ్యమ్మ వలస మండలం, డంగభద్ర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు ఆహ్వానం మేరకు సోమవారం జోగివారి వివాహ రిసెప్షన్ లో పాల్గొని చి.కు.ప్రణయ కుమారి,చి.శ్రీకాంత్ లను అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు. వారి వెంట రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ, సత్యం నాయుడు, రాంబాబు, శ్రీరామ్ మూర్తి నాయుడు, తవిటి నాయుడు, ముదిలి బాబు విజయంకుశం, సుమన్, నారాయణ స్వామి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి



**పార్వతీపురం, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తంలి 05 లి ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేయాలి



**మక్కువ, సెప్టెంబర్ 29(మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రతి గురువారం మండలంలో గల అన్ని గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఫిర్యాదులను స్వీకరించేందుకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామం సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు తెలిపారు. సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండల ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గురువారం గ్రామ సచివాలయంలో ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్రతి సోమవారం కూడా మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇక మీదట మండల ప్రజలు ఎవరు కూడా తమ సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులు చేసేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రాల్లో , ఆయా గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణ విభాగాలు ఏర్పాటు చేయడమైనట్టు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను మండల కేంద్రంలోని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా శీబిల్లిపెద్దవలస గ్రామ పంచాయతీ పరిధి గల కాముడు వలస గ్రామంలో నివసిస్తున్న 12 మంది గిరిజన కుటుంబీకులకు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో , ఎన్ అర్జునరావు సదరు గ్రామానికి తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ జోగారావు కి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఎన్ సూర్యనారాయణ కూడా పాల్గొన్నారు.

## సీతంపేట ఐటీడీ ఏపిజే ఆర్ఎస్‌కు 23వినతులు



**సీతంపేట సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటీడీ ఏపిజెఆర్ ఎస్ కు 23మంది గిరిజనులు తమ వినతులు అందించారు. ఏపిఓజి చినబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైకార్ రుణాలు అందించాలని, ఉపాధి ఉద్యోగ అవకాసాలు కల్పించాలని పలువురు తమ అవసరాలుకొరకు వినతులు అందించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ డి ఈ ఈ రాధారాణి, డైప్యూటీ డి ఈ ఓ జి రామమోహన్ రావు, డి ప్యూటీ విజయ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలమాంబ ఆలయంలో పంచా అమృతాభిషేకం



**మక్కువ, సెప్టెంబర్ 29, (మేజర్ న్యూస్) :** దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో తొమ్మిది వ రోజు నేడు అనగా మంగళవారం నాడు చదురు గుడిలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారికి పంచా అమృతాభిషేకం నిర్వహించబడని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శ్రీ పోలమాంబ అమ్మవారి ధృవమూర్తికి ఉదయం తొమ్మిది గంటలకు పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర, వివిధ రకాల ఫలజాతులు, ఫల రసాలతో, పంచామృతాభిషేకములు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

# చింతల గూడ వీధి పాఠశాలలో సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 29 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఉన్న చింతల గూడ వీధి ఎయిడెడ్ ఎలిమెంటరీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఏటా పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవి పూజా కార్యక్రమాలను విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటామని పాఠశాల మేనేజర్ బేతా కృష్ణమూర్తి నాయుడు తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తిని కనబరిచి సక్రమంగా విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత విద్యావంతుడుగా తీర్చి దిద్దినందుకు గాను సరస్వతి దేవికి పూజ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మేరకు పాఠశాలలకు దసరా సెలవులు అయినప్పటికీ పలువురు విద్యార్థులు వచ్చి సరస్వతి దేవి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి పాల్గొన్నారు.



## ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి

### పార్వతీపురం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తంలి 05 లి ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనగా విద్యాసంస్థల అధినేత తూముల పుట్టిన రోజు వేడుకలు



బొబ్బిలి, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ : విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావు కు ఎమ్మెల్యే ఆర్వీఎస్కెకె రంగారావు (బేబినాయన) పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు సోమవారం తూముల కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన ఆయన మాట్లాడుతూ తూముల భాస్కరరావు ఇదే కళాశాల చదివి, విద్యార్థి నాయకుడు గా ఎదిగారని కొనియాడారు.అలాగే అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# "డిజిటల్ బుక్ జగనన్న 2.0" ప్రతి వైసిపి కార్యకర్తకు శ్రీరామ రక్ష!

### పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరణ

### ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి

### దురదృష్టవశాత్తు చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు - మాజీ శాసనసభ్యులు జోగారావు



**పార్వతీపురం, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గ వైసిపి మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో డిజిటల్ బుక్ జగనన్న 2.0 ను ఆవిష్కరించి నియోజకవర్గ స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే రాష్ట్ర వ్యాప్తంగా 'డిజిటల్ బుక్' ఓపెన్ చేయడం జరిగింది అని, రాష్ట్రంలో అన్యాయానికి గురైన వైసిపి కార్యకర్తల కోసం ఈ డిజిటల్ బుక్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇటీవల రాష్ట్ర స్థాయిలో రిలీజ్ చేయడం జరిగినది అని, నేడు మనం నియోజకవర్గస్థాయిలో విడుదల చేయడం జరిగినది అని తెలుపుతూ ఇది రెండు రకాలుగా పని చేస్తుంది అని అన్నారు. స్లాష్ డిజిటల్ బుక్, స్లాష్ వి వైయస్సార్సిపి డాట్ కామ్ లోకి వెళ్ళి మీ ఫోన్ నంబర్ టైప్ చేయగానే ఓటిపి వస్తుంది ఈ రోజు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయం అని, ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయి అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి అని తెలిపారు. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తు ప్రజల పక్షాన పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, ప్రధాన కార్యదర్శిలు పోల సత్యన్నారాయణ , తప్పిట ప్రసాద్, అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి వైఎస్ చైర్మన్ యిండుపూరు గున్ణేశ్వరరావు, జడ్పీటీసీలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి రవికుమార్, స్టేట్, జిల్లా విభాగాల ప్రధాన కార్యదర్శులు నడిమింటి రామకృష్ణ, పి ఎస్ ఆర్ నాయుడు, పోల ఈశ్వరనారాయణ, జిల్లా రాష్ట్ర పార్టీ ప్రతినిధులు షేక్ షఫీ, జలాల్, వై తిరుపతిరావు, పాత గౌరీ శంకరరావు, వి గురు రాజు, బి శంకరరావు, బి ముకుంద, సర్పంచ్లు బి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు రామారావు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**పార్వతీపురం, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సూచనల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ రేపు సెప్టెంబర్ 30వ తేదీన మంగళవారం ఎస్సీ సెల్ అనుబంధ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డా.ఎ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోల సుధాకర్ అధ్యక్షతన షెడ్యూల్ కులాల ప్రజా ప్రతినిధులు, మండల విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమక్షంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా నిర్వహించబోయే నిరసన కార్యక్రమాన్ని అన్ని అనుబంధ విభాగాలతో పాటు దళిత సామాజికవర్గ పార్టీ నాయకులను, దళిత సంఘాలను కలుపుకుంటూ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అన్ని మండలాలు, పురపాలక సంఘం నాయకులు అందరికీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భూతల వెంకటరమణ, ఆర్టీఏ విభాగం కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కురమాన శ్రీనివాసరావు, సర్పంచ్ చెరుకుబిల్లీ బంగారమ్మ, సీనియర్ నాయకులు గొంగాడ లక్ష్మణరావు, జొన్నాడ శ్రీకాంత, చింతాడ రాజేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయ వంతంగా మెగా వైద్య శిబిరం



**తెర్లాం, మేజర్ న్యూస్ :** స్వస్త నారి స్వశక్తి పరివా ర్ అభియాన్ పథకం లో భాగంగా పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సోమవారం జరిగిన మెగా వైద్య శిబిరం విజయ వంతంగా నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రిషి కుమార్ ఆర్థోపెడిక్ డాక్టర్.సాంబమూర్తి లతో పాటు స్థానిక వైద్యాధికారులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు డాక్టర్ సామంతుల వెంకటేష్ డాక్టర్ మనోజ్ఞ రమణి లు వైద్య చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో లో పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రి పరిధిలోగల పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రోగులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా రక్తపోటు గుండె పోటు ఎముకలు నొప్పులు బి.పి సుగర్ వంటి పలు రోగాలకు చికిత్స లు అందించారు. కొంత మంది రోగులకు శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి ఆపరేషనలకు రిఫర్ చేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు అందించారు.

## దేవీ నవరాత్రులలో 8వ రోజు అమ్మవారు సరస్వతీదేవి రూపం





బొబ్బిలి, సెప్టెంబర్,29, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రులలో మూల నక్షత్రంరోజున అమ్మవారు చదువులతల్లి శ్రీసరస్వతీ దేవిగా దర్శనమిస్తారు. అమ్మవారి జన్మనక్షత్రం మూల నక్షత్రం రోజున శ్రీసరస్వతీ దేవిగా ఆరాధిస్తాం చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష, మహా సరస్వతులుగా సప్త నామాలతో పూజింపబడేది చదువుల తల్లి సరస్వతి. ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని.శ్లోకం సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా పద్మపత్ర విశాలాక్షీ పద్మ కేసరవర్ణినీ నిత్యం పద్మాలయాదేవీ సా మాం పాతు సరస్వతీ! అంటూ చదువుల తల్లిని ప్రార్థిస్తే జ్ఞానానికి లోటుండదని శాస్త్రం చెబుతోందని ఆలయ పురోహితులు చెబుతున్నారు.ఈ మేరకు సోమవారం గొల్లపల్లి దాడి తల్లి ఆలయం తో పాటు పట్టణం లో ఉన్న అనేక ఆలయంలో సరస్వతి అమ్మవారి ని భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా పుణ్య తిథిని జయప్రదం చేయండి

**– ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దువ్వాడ శ్రీధర్**

**పలాస, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** శ్రీ సద్గురు శిరిడి సాయిబాబా 107వ పుణ్య తిథిని జయప్రదం చేయాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పలాస శివాజీ నగర్ సాయిబాబా ఆలయ ధర్మకర్త, నిత్య అన్నదాత దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక శివాజీ నగర్ లో గల ఆయన స్వగృహంలో మాట్లాడుతూ శిరిడి సాయిబాబా మహా సమాధి దినం లేదా సాయిబాబా పుణ్య తిథి అంటే సాయిబాబా తన మృతదేహాన్ని స్వర్గలోకానికి విడిచిపెట్టిన రోజు అని అన్నారు. శ్రీ సమర్థ సద్గురు సాయినాథ్ మహారాజ్ మహా సమాధి చెందిన రోజు విజయదశమి కావున అక్టోబర్ రెండవ తేదీ గురువారం నాడు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి శివాజీ నగర్ లో గల మందిర ప్రాంగణంలో ఉదయం నుండి విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ధర్మపురి వాయునందన శర్మ చేతుల మీదుగా జరుపబడుతుందని చెప్పారు.ఆ దినం ఉదయం 10 గంటలకు అన్నాభిషేకం మందిరానికి వచ్చిన భక్తుల యావన్మంది చేతులు మీదుగా జరుగుతుందని చెప్పారు.అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాదం ఉంటుందని తెలిపారు.గురువారం ఉదయం 6 గంటలకు ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి స్మరణ భక్తుల ఏకకంఠంతో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం తో పాటు పలాస నియోజకవర్గం, పరిసర ప్రాంత భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని దువ్వాడ శ్రీధర్ కోరారు.



# ప్రీస్కూల్ విద్యా ప్రాముఖ్యత

**చింతపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యతపై అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసించే చిన్నారుల తల్లి దండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. లోతుగెడ్డ సెక్టార్ పరిధిలోని మేడూరు గ్రామం లోని మెట్ట వీధి అంగన్వాడీ కేంద్రంలో ఆ సెక్టార్ సూపర్ వైజర్ తులసి ఆధ్వర్యంలో ప్రీస్కూల్ విద్య ప్రాముఖ్యత ( థీమ్) అనే అంశంపై పోషణ మహా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ అంగ న్వాడీ కేంద్రాలలో అందుబాటు లో ఉన్న ప్రీ స్కూల్ మెటీరియ ల్ ను సద్వినియోగం చేసుకో వడం ద్వారా ప్రీస్కూల్ చిన్నా రులు విద్య ప్రాముఖ్యత పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా "ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత" అనే థీమ్‌తో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ప్రీస్కూల్ మెటీరియల్, పిపి1, పిపి 2 పుస్తకాలను ప్రదర్శనలో ఉంచి వాటి వినియోగంపై వివరించారు. పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీకి పంపించి, అందుబాటులో ఉన్న పాఠ్య సామగ్రి ద్వారా ప్రాథమిక విద్య అలవర్చాలని అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి కార్య కర్తలు, అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు, పీసా కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దుర్గా దేవి కి ప్రత్యేక పూజలు

**- కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి.**

**: చింతపల్లి ఎంపీపీ అనూష దేవి.**

**చింతపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కనకదుర్గమ్మ అమ్మ వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నా రు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కొని స్థానిక రంగా సెంటర్లో కొలువు తీర్చిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీర సమర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనం గా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారానికి వైసీపీ వినతి పత్రం

**కొత్తూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో యూరియా కొరత, ఇకేవైసీ, ఇ క్రాప్ నమోదు పై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి స్థానిక వ్యవసాయ అధికారులకు కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్య నారాయణ, యంపిపి సవర సావిత్రి మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి యూరియా సమస్య పరిష్కరించాలని కోరారు. ఇకేవైసీ నమోదు సక్రమంగా చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు సిహెచ్ సూర్య నారాయణ, సర్పంచ్ ఆగతముడి రంజిత్,ఆగతముడి నాగేశ్వరరావు ,గార రాజుల నాయుడు,వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాసాలు

**నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్:** విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నవరాత్రులలో దుర్గమ్మ మూలా నక్షత్రం నాడు శ్రీ సరస్వతి అమ్మవారు అవతారం లో ఉంటుంది. కావున ఈ మూలా నక్షత్రం రోజు సామూహిక అక్షర స్వీకార కార్యక్రమాన్ని విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాల నిర్వహించింది. వేదపండితుడు ఉమామహేశ్వరరావు శాస్త్రోక్తముగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించుకున్నారు. అక్షరాభ్యాసం చేయించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను ప్రబంధ కారిని కమిటీ అధ్యక్షులు శ్రీ నానాజీ గాడ్గే తల్లి మొదటి గురువు అని తన వద్ద పూర్తి సంస్కారాన్ని నేర్చుకొని పై స్థాయికి ఎదగాలని, అలా తల్లిదండ్రులు వారికి సహకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జామి రామచంద్ర రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ సత్యం రాజు, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ , ప్రధాన ఆచార్య డిల్లేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది సూర్యనారాయణ, శ్రీదేవి, అనురాధ, అరుణ, అంజలి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అంతర్ల అనాదీశ్వర ఆలయంలో దసరా శరన్నవరాత్రి పూజలు

**చింతపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** చింతపల్లి సమీపం లోని అంతర్ల అనాదీశ్వర ఆల యంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. సరస్వతి రూపంలో ఆలయంలో దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణమంతా భక్తుల నినాదాలతో మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు హాజరైన ఈ మహోత్సవంలో ప్రాతఃకాలం నుంచే పెద్ద ఎత్తున కుంకుమ పూజలు, హోమాలు, అర్చనలు జరిగా యి. ఆలయ నిర్వాహకులు మాతాజీ వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని అలంకరించి మహా మంగళ హారతు లు చేశారు. ఈ సందర్భంగా సాంప్ర దాయ పూజా కార్యక్రమాలు , ధార్మిక వేడుకలు వైభవంగా సాగాయి చింతపల్లి, గూడెం మండలాలతో పాటు సమీప గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదా లు అందు కన్నారు.దసరా శరన్నవరాత్రి సందర్భంగా దుర్గామాత స్వరూ పంలో సరస్వతి ఆరాధన జరపడం ఒక విశిష్ట ఆచారమని అనాదీశ్వర ఆలయ నిర్వాహకురాలు మాతాజీ పేర్కొన్నారు.అంతర్ల అనాదీశ్వర ఆలయంలో జరిగిన ఈ శరన్నవరాత్రి వేడుకలు ప్రాంతీయ ప్రజలకు ఆధ్యా త్మిక ఆనందాన్ని అందించాయి.



# కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ఎండగడదాం

**- వైఎస్ఆర్సిపి శ్రేణులకు క్యూ ఆర్ కోడ్ తో రక్షణ.**

**- ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత.**

**చింతపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ఎండ గడదామని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీ టీసీ సభ్యుడు పోతురాజు బాల య్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ల ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యం లో సోమవారం నిర్వహించిన కూటమి ప్రభుత్వ అరాచక పరిపాలనను నిరసిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ క్యూఆర్ కోడ్ ను పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అరాచక పాలనలో వైకాపా శ్రేణులకు క్యూ ఆర్ కోడ్ తో రక్షణ కల్పించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో అధికారమే లక్ష్యంగా అమలు సాధ్యం కానీ హామీలను గుప్పించి అధికారం లోకి వచ్చిన కూటమి సర్కారు నేడు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయ కుండా అరాచక పాలన కొన సాగిస్తుందన్నారు.



వైఎస్ఆర్సిపి నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం అధికారాన్ని వాడు కుంటుందన్నారు. కూటమి ప్రభుత్వ నియంతృత్వ పోకడ వలన వై య స్సార్ సిపి శ్రేణులు ఇబ్బందు లకు గురికాకూడదనే సదుద్దేశంతో ఈ క్యూ ఆర్ కోడ్ ను జగన్మోహన్ రెడ్డి రూపొందించారన్నారు. దీనివలన పార్టీ శ్రేణులకు రక్షణ ఏర్పడు తుందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పెద బరడ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీలు చిందాడ జయ లక్ష్మి, తాంబేలి మోహన్ రావు, పొట్టిక లోవరాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన "కృష్ణగాడి కురుక్షేత్రం"

శ్రీకాకుళం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: సిక్కోలు నటీనటులు, నటించలేదు, జీవించారని, సామాజిక, సంఘ సేవకులు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు లయన్ ఉర్లం. శివతేజ పట్నాయక్ అన్నారు. స్థానిక అరసవల్లి కూడలి వద్దగల ఎన్వి స్టూడియోలో కృష్ణగాడి కురుక్షేత్రం లఘు చిత్రం పోస్టర్ ను, చిత్ర బృందంతో విడుదలచేస్తూ, కృష్ణగాడి కురుక్షేత్రం అందరినీ ఆలోచింపజేస్తుందని, కుటుంబంతో చూడదగ్గ చిత్రమని, చిత్ర విశేషాలను సోమవారం పంచుకున్నారు. ఏ.దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన కృష్ణగాడి కురుక్షేత్రం ఒక ఇండిపెండెంట్ ఫిల్మ్ అని, దిలీప్ షార్ట్ ఫిలిమ్స్ అనే యూట్యూబ్ ఛానల్ లో ఈ రోజు విడుదల చేశామని దిలీప్ కుమార్ తెలిపారు. ఇందులో ప్రధాన పాత్రదారులుగా సాయి సుధాకర్, ప్రేమ్ సుప్రీం, రమేష్ నారాయణ్, శివజ్యోతి, సత్యవతి, రమణ మనిగమ్, గురు నాయుడు, సాయి, భరత్ నటించటం జరిగిందన్నారు. ఈ రోజు చిత్ర బృందమంతా కలిసి వీక్షించామని, చిన్న చిత్రాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుందని, పెద్ద చిత్రాల తరహా నిర్మించారని, రానున్న రోజులలో దిలీప్ కుమార్ సమాజానికి సందేశాత్మక చిత్రాలను కూడా అందిస్తారని చిత్ర ప్రధాన పాత్రధారి సాయి సుధాకర్ అన్నారు. చిత్రాన్ని దిగువ లింక్ పై క్లిక్ చేసి వీక్షించవచ్చన్నారు. చిత్ర విడుదల కార్యక్రమంలో కృష్ణగాడి కురుక్షేత్రం చిత్ర బృందంతోపాటు, శ్రీకాకుళంలో ఉన్న ఫిల్మ్ మేకర్స్ నల్లి విశ్వ చైతన్య, మ్యూజిక్ మామ సురేష్, తేజ్ మహేంద్ర, వాల్ పోస్టర్ వాసు, తారక్,శ్యామ్, రాజు, శ్రీకాకుళం నటీనటులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే వృత్తివిద్య

నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: విద్యార్థుల సమగ్ర అభివృద్ధి తో పాటు వారి భవిష్యత్తును నిర్దేశించేది ఆచరణాత్మక వృత్తి విద్యా అని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ అన్నారు. రాష్ట్రప్రభుత్వం మరియు సమగ్ర శిక్ష అధ్వర్యంలో విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యా కార్యక్రమము అమలు చేస్తోంది. 9 వతరగతి నుంచి 12 వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఐటి/ఐటిఈఎస్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ వంటి విభాగాల్లో ఆచరణాత్మక పరిజ్ఞానం అందించడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలంలో గల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 10 వతరగతి విద్యార్థులు సాధారణ పాఠ్యాంశాలతో పాటు, వృత్తివిద్యా అయిన ఐటి/ఐటిఈఎస్, ఎలక్ట్రానిక్స్ వంటి వివిధ విభాగాలలో శిక్షణ పొందుతున్నారు . అందులో భాగంగా సంవత్సరానికి 3 సార్లు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దసరా సెలవులు సందర్భంగా పోలాకి మండలంలోని వివిధ ఇంటర్ నెట్ సెంటర్లు, ఫొటోస్టూడియోలు, మీసేవలు, ఆధార్ సేవా వంటి కంప్యూటర్ ఆధారిత సేవా కేంద్రాలలో,ఎలక్ట్రికల్ షాపులులో 10 రోజుల పాటు విద్యార్థులు శిక్షణ ఇచ్చిన తరువాత, విజయవంతంగా శిక్షణ పొందిన విద్యార్థులకు ధృవపత్రాలు అందజేయబడతాయని, అవి విద్యార్థులకి ఉపాధి అవకాశాలను విస్తరింపజేస్తాయని జిల్లా వృత్తి విద్య కోఆర్డినేటర్ బి.తిరుపతిరావు, జి శంకర్రావు ఇంటర్న్‌షిప్ విద్యార్థులను సందర్శించిన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి/ఐటిఈఎస్ మరియు ఎలక్ట్రానిక్స్ వృత్తివిద్య ఉపాధ్యాయులు కె.రామ నాయుడు, పి.మురళీమోహన్ పాల్గొన్నారు.




# సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ శంకర్

నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ శ్రీదేవి నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీ పంచాయితీ గ్రాంట్ నాలుగు లక్షల రూపాయలు కేటాయించినట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులతో నరసన్నపేట మేజర్ పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన ధ్యేయంగా సిసి రోడ్ నిర్మాణ పనులను చేవడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ప్రసాదరావు, వార్డు సభ్యులు శ్రీధర్, సింహాచలం, షణ్ముఖరావు ఇతర పెద్దలు పాల్గొన్నారు.



# పిడుగు పాటుకు వ్యక్తి మృతి

కొత్తూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం సిర్సువాడ గ్రామానికి చెందిన కోటిలింగాల హరిశ్చంద్రుడు(54) సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు మృతి చెందాడు. సాయంత్రం కురుస్తున్న వర్షానికి హరిశ్చంద్రుడు ఇంటి పెరటి లోనికి వెళ్లగా ఇంతలో భయంకరమైన శబ్దంతో పిడుగు పడగానే అపస్మారక స్థితి లోనికి వెళ్లి పోగా కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తూరు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలియ జేశారు. మృతుడు కూరగాయలు వ్యాపారం చేస్తూ కుటుంబం పోషణ సాగిస్తున్నారు. మృతునకు భార్య అనసూయ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోవడం తో కుటుంబస్తులు బోరున విలపిస్తున్నారు.



# సేవా పక్షోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: సేవా పక్షోత్సవాల్లో( ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని) భాగంగా. 30-09-2025, మంగళవారం ఉదయం 10 గంటలకు.. నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో "రక్తదాన శిబిరము, వైద్య శిబిరము నిర్వహించ పడుతుందని,ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అదేవిధంగా రక్తదాతలను, వ్యాధిగ్రస్తులను గుర్తించి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా అందరూ సహకరించవలసిందిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చింత పాపారావు విజ్ఞప్తి చేశారు.



# విజయ దుర్గా భవాని సన్నిధానంలో కుంకుమ పూజలు

నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: విజయ దుర్గా సన్నిధానం గాంధీనగర్ 4వ వీధి భవానీ భక్తులు ఆధ్వర్యంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి రహదారిలోని భవానీల సన్నిధానంలో సోమవారం ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వందలాది మంది ముత్తైదువులు పాల్గొన్నారు. భవాని స్వాములు కుంకుమ పూజలకు అవసరమైన పూజా సామగ్రి అందజేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో అమ్మవారి సన్నిధానంలో కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భవాని సన్నిధానంలో ప్రతిరోజు భవానిలో విశేష పూజలతో అమ్మవారి దీక్షను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గురు భవానీ, భవానీలు పాల్గొన్నారు.



# ఉడాన్ యాత్రీ కేఫ్ ను ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు




శ్రీకాకుళం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కేఫ్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం నాడు ప్రారంభించారు. విమానాశ్రయాల్లో ఆహారం మరియు బేవరేజ్‌లు కేవలం రూ.10 నుండి అందుబాటులో ఉండడం ద్వారా ప్రతి ప్రయాణికుడికి అదనపు సౌకర్యాన్ని చేరువ చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచన.. అందరికీ అందుబాటులో, సునిశితమైన విమాన ప్రయాణం ఆవిష్కరణలో ఇది మరో బలమైన అడుగుగా రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. ఈ సందర్భంగా విజయవాడ విమానాశ్రయంలో ప్రయాణికులతో మాట్లాడి, వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే "అమ్మ పేరుతో - ఒక చెట్టు" కార్యక్రమంలో భాగంగా విమానాశ్రయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, ఎ.ఎ.ఐ. అధికారులు మరియు విమానాశ్రయ సిబ్బంది పాల్గొన్నారు.

# "సూర్య" కదనానికి స్పందన

నరసన్నపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని జూనియర్ కళాశాల రహదారిలోని చేతిపంపు మరమ్మత్తులను గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం నిర్వహించారు. ఆదివారం సూర్య దినపత్రికలో "కనుమరుగవుతున్న చేతిపంపులు" శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందించిన మేజర్ పంచాయతీ అధికారులు ప్రజా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మరమ్మతు నిర్వహించారు. క్రీడాకారులు విద్యార్థులు వాకర్స్ గ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రజా ఫిర్యాదులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

**: జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో (పబ్లిక్ గ్రీవెన్స్) లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి అని,నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 44 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులు ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 44 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరితమైనవి, ఆస్తి తగాదాలు,సివిల్, ఇతరత్రా అంశాలపై స్వీకరించారు.



## రైతులు సంక్షేమం కోసం పథకాలు అమలు

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన బగాది శేషు, కార్యవర్గ సభ్యులు 14 మంది ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. తొలుత పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో మార్కెట్ కమిటీలు అత్యంత కీలకమని, రైతుల నుంచి ఉత్పత్తులు సేకరించడంతో పాటు వారికి అవసరమైన సహకారాన్ని అందించాల్సి ఉంటుందని అన్నారు. ఇతర జిల్లాల తరహాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు అభివృద్ధి చెందాలని సూచించారు. మార్కెట్ కమిటీని బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందని రైతులకు వీటీ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకీ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు మంచి పదవులు లభిస్తున్నాయని ఆనందంగా ఉందని చెప్పారు. తొలుత ఛైర్మన్ బాగాది శేషగిరిరావుతో పాటు డైరెక్టర్లు తో ప్రమాణం స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, నాలుగు మండలాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి నిధులు వస్తున్నప్పటికీ కూడా అదే స్థాయిలో వసతులు కల్పించడం లేదు

**పాతపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యం కోసం పంచాయితీ అభివృద్ధి కోసం అనేక విధాలుగా నిధులు వస్తున్నప్పటికీ కూడా ఆ నిధుల వినియోగంలోనూ విధుల నిర్వహణలో ను సంబంధించిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడం వలన ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని తాసిల్దారు వారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీ ఎన్ ప్రసాద్ రావు గారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి ఫిర్యాదు ద్వారా కోరారు గ్రామపంచాయతీ కేంద్రమైన పాతపట్నం మండల కేంద్రంతో పాటు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం కూడా అయినటు వంటి మేజర్ పంచాయతీకి పన్నుల రూపంలోనూ మరియు ప్రభుత్వాల నుండి కూడా అనేక విధాలుగా నిధులు వస్తున్నప్పటికీ కూడా అదే స్థాయిలో పంచాయితీ అధికారులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం లేదు పంచాయతీ కేంద్రంలో అనేక వీధులలో ఉన్న మురికి నీరు కాలువలలో చెత్త మరియు వ్యర్థాలు నిలువ ఉండడం వలన మురికి నీరు రోడ్లపైకి వచ్చి నిలువ ఉండడం వలన భయంకరమైన దుర్వాసనతో పాటు దోమలు పెరిగిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు అనారోగ్యాలకు కూడా గురి అవుతున్నారు అని ఇదే విషయాన్ని ఇది వరకే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చెత్త వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ లాంటి మందులు వేయమని కోరిన అందుకు వారు కనీసం పట్టించుకోలేదు అని అది వారి బాధ్యతారాహిత్యానికి నిర్లక్ష్యానికి ఒక నిదర్శనముగా భావించవలసి వస్తుంది అని అన్నారు ఇదివరకే నిర్మించిన రోడ్లలో కొన్ని రోడ్లు పాడైపోయి న ప్పటికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టినందున మరియు కొన్ని వీధులలో రోడ్లు నిర్మాణాలే చేపట్టినందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని ఈ పంచాయతీలో ఉన్న అన్ని వీధులలోనూ ఉన్న ప్రజలు అందరు కూడా సమానమే అయినప్పటికీ కూడా ఆ వీధులను ఆ ప్రజలను ఆ విధంగా



నిర్లక్ష్యం చేయడం సరికాదు అని అది దేనికి సంకేతం అని ప్రశ్నిస్తూ కొన్ని వీధులలో ఉన్న తాగునీటి సమస్యల వలన మరికొన్ని వీధులలో త్రాగునీరు సరఫరా ఉన్నప్పటికీ కూడా సరైన విధముగా నిర్వహణ లేనందున త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు జాతీయ రహదారితో పాటు అనేక ప్రాంతాలలో చెత్త వ్యర్థాలు పడి ఉండడం వలన అనేక రకాలు అయిన మూగజీవులు సంచరిస్తూ ఉండడం వలన ప్రజలు మరియు వాహనదారులు ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలకు కూడా గురి అవుతూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు విస్తరించిన పాతపట్నంలో అనేక ప్రదేశాలలో కనీస మౌలిక వస్తువులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉన్నారని ఆ ప్రాంతాలలో కూడా మౌలిక వసతులు కల్పించాలని మరియు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది అని అందుకు వారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు అని బి నారాయణమూర్తి అన్నారు

## డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు ప్రదీప్

**పాతపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 29: వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్రీమతి రెడ్డి శాంతి సూచనలు మేరకు పాతపట్నంలో వైసీపీ నేతలు డిజిటల్ బుక్ క్యూఆర్ పోస్టర్ను సోమవారం ఆవిష్కరింప చేశారు పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాల ప్రదీప్ ఆధ్వర్యంలో పాతపట్నం మెయిన్ రోడ్డు పై కార్యకర్తలతో కలిసి ఆవిష్కరింప చేశారు కార్యకర్తలకు అండదండలుగా పార్టీ ఉంటుందని ముఖ్య ఉద్దేశంతో ప్రియతమ నేత జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని అందుకుగాను ఈ పోస్టల్ ఆవిష్కరింప చేయడం జరిగిందని అధ్యక్షుడు ప్రదీప్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏజీపీ గేదెల సూర్యం నియోజకవర్గ ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు ఏనుగు తల సూర్యం మండల ఉపాధ్యక్షుడు గోకవలస రాము సర్పంచులు తూలుగు ప్రవీణ్ కుమార్ పనుకు మోహన్ రావు రుగడ మాజీ సర్పంచ్ రామకృష్ణ మజ్జి వరదరాజు మజ్జి తిరుపతిరావు పెద్దింటి సుందర్ రావు టంకాల సుధాకర్ అందవరపు రాజు పిన్నింటి ఫల్గుణ రావు తమ్మిరెడ్డి వంశీ ఎర్లింకి కాంతారావు కంటుబోతు గోపి పెద్దింటి నాగేష్ నాగరాజు సోమేష్



పైల భోగిరాజు తలగాపు సింహాద్రి దాసరి సోమేశ్వర రావు విష్ణు తోపాటు వైసీపీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యమే సామాజికం

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**సారవకోట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం, బుడితి సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ,ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి గ్రామ అభివృద్ధి మహిళల ఆరోగ్యం మీదే ఆధారపడి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి కార్యక్రమాలు మహిళలకు మాత్రమే కాకుండా, వారి కుటుంబాలకు, సమాజానికి కూడా బలమైన పునాది వేస్తాయి. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో , హాస్పిటల్ సూపరింటెండెంట్ , డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను వినియోగించుకుని ఎరువులు పంపిణీకి సాధ్య సాధ్యాలు పరిశీలించండిలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులి**

**- వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష**

**- రైతులకు ఇబ్బందులు లేకుంగా ఎరువులు పంపిణీచేయాలని ఆదేశం**



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29, మేజర్‌న్యూస్:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రానున్నరోజుల్లో సాంకేతికతను వినియోగించుకుని ఎరువులు పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆధార్ అనుసందానం చేసి రైతులకు ఎరువలు పంపిణీ అంశాన్ని సాధ్య సాధ్యాలు పరిశీలించాలని సూచించారు. ఒక్కరైతుకూడా ఇబ్బందులు పడకుండా ఎరువులు పంపిణీ చేయాలని ఆధికారులకు ఆదేశించారు.గతం కంటే లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ప్రణాళికతో ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రధానంగా నానో ఎరువుల ఆశ్యకత ,వాటి ప్రయోజనాలు రైతులకు ప్రత్యక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి ఒక్కరైతు ఈ పంట నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.శాస్త్రవేత్తల సూచనలు పాటించి అవసరమైన మేరకేఎరువులు,పురుగుమందులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ,నానో ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, వాటి ఉపయోగాలు రైతులకు తెలపాలని సూచించారు. డ్రోన్ల ద్వారా పిచికారి చేయడం ద్వారా రైతులుమెరుగైన లాభాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

# బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలి

**- పి.ఎమ్.ఆర్.సి లో ఎకడమిక్ సెల్ ప్రారంభం**

**: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**అరకులోయ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఫేస్ 2 లో మంజూరై ఆగిన పనులు తిరిగి ప్రారంభించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.స్థానిక స్థానిక రవ్వలగుడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల భవనంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో సీఎం హామీ పనులపై సమగ్ర గిరిజన ఇంజనీరింగ్ , పంచాయతీ రాజ్, విద్యాశాఖ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఫేస్ టూ లో పనులు ఏ ఏ ఇంజనీరింగ్ శాఖలకు మంజురయ్యాయన్న అంశంపై ఆరా తీశారు.ఫేస్ 1 లో మంజూరైన పనులన్నీ సకాలంలో పూర్తయినందున జిల్లాలోని ప్రజలందరూ సంతృప్తి చెందినట్లు ఆయన చెప్పారు. ఫేస్ 2 లో ఆగిపోయిన పనులు ఏ టి డబ్ల్యూ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలిసి తిరిగి సందర్శించి వాటి స్థితిగతుల పై నివేదిక తయారు చేయాలని ఆయన ఆదేశించారు. లేటెస్ట్ ఫోటోస్ తీసుకుని యాప్ లో అప్లోడ్ చేయాలని.ఫేస్ టు కి ఇన్పుట్ డేటా షీట్ తయారు చేయాలని ఆయన సూచించారు. ఫేస్ టు లో ఇంతవరకు ప్రారంభం కాని పనులకు ప్రతిపాదనలు తయారుచేసి వచ్చే నెల 10వ తేదీలోగా పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో మండల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల జాబితాను ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు కలిసి తనిఖీ చేసి తయారు చేయాలని ఆయన ఆదేశించారు.జాబితాను పగడ్బందీగా తయారు చేయాలని, జాబితాను జాబితాను తూతూ మంత్రంగా రూపొందిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎస్ ఎమ్ ఐ పనుల స్థితిగతులపై ఆయన ఆరా తీసి పలు సూచనలు చేశారు. బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి (ఎఫ్ ఎల్ ఎన్) టీచర్స్, ఎంఈఓస్, హెచ్ఎంస్ తప్పకుండా హాజరు అవ్వాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైన్స్ కి బేస్ లైన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తయింది అని తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సమర్ధవంతంగా ఈ ట్రైనింగ్ కార్యక్రమం చెయ్యాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో ట్రైనింగ్ ప్రోగ్రాంలను తనిఖీ చేస్తామని అన్నారు. జిల్లాలో రాబోయే కాలంలో కూడా పరీక్షలలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు పాఠశాలల్లో ఎక్కడైతే పూర్ పర్ఫామెన్స్ ఉందో ఆ సంబంధిత టీచర్, హెచ్ఎం, ఏ టి డబ్ల్యూ , ఎంఈఓస్ పై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఐటీడీఏ వారీగా పీఎంఆర్సి లో అకాడమిక్ మోనిటరింగ్ సెల్ ప్రారంభిస్తామని అన్నారు. విద్యాశాఖ నుంచి సిబ్బందిని డిప్యూటీ చేసి అకాడమిక్ పెర్ఫార్మెన్స్, లర్నింగ్ అవుట్ కమ్స్, ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ కార్యక్రమంపై పర్యవేక్షిస్తామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, వెర్చువల్ లో రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ పిఓలు బి.స్మరణ రాజ్,శుభం నొక్వాల్,సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు,డిఈఓ పి.బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఈఈ లు, పంచాయతీరాజ్ ఈఈ లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, 22 మండలాల ఏఈలు,డిఈ లు,ఎంఈఓలు, ఏటిడబ్ల్యూఓలు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను సత్కరించిన కొత్తూరు

**: బార్ అసోసియేషన్**



**కొత్తూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఆయన క్యాంపు కార్యాలయం లో సత్కరించారు. కొత్తూరు, పాతపట్నం కోర్టులకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని శాసన సభ దృష్టి కి తీసుకొని వెల్లి నందుకు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు.దుస్సాలువతో కప్పి సన్మానించారు. కక్షి దారులు ఇబ్బందులు శాసన సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెల్లినందుకు ఆయనకు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**- పంచాయతీ నిధులతో కోమలబంధ గ్రామంలో కొత్త మోటార్ ఏర్పాటుచేసిన సర్పంచ్ గోపాల్.**



**చింతపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పంచాయతీ పరిధి లో ని కోమలబంధ గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారా నికి కృషి చేయడం జరిగిందని పెద బరడ సర్పంచ్ సమిడి గోపాల్ అన్నారు. పెదబరడ గ్రామపంచాయతీ కోమల బంధ గ్రామంలో తీవ్రంగా ఉన్న త్రాగునీటి సమస్యను ఆ గ్రామ స్తులు సర్పంచ్ గోపాల్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన సమస్యను తీవ్రతను గుర్తించి గ్రామపంచాయతీ నిధులతో సోమవారం మోటా ర్ ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేయడం తో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో గ్రామస్తులు గెమ్మెల రాజ బాబు, కొర్ర దావీదు, గెమ్మెల కృష్ణ, కొర్ర నాయుడు, వంతల శ్రీను, అధిక సంఖ్యలో మహిళ లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజక వర్గం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతా లనుంచి ప్రజలు తమ వినతని అందజేశారు. వచ్చిన వినత పత్రాలను స్వయంగా పరిశీలించి గ్రీవెన్స్ కు హాజరైన రెవెన్యూ, ఇరిగేషన్ రహదారులు,పంచాయితీ ,విద్యుత్ శాఖ అధికారాలకు అక్కడి కక్కడే ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ఆదేశించారు.ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఇక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపు తప్పి పంట పొలల్లోకి దూసుకు వెల్లిన వాహనం



**అనంతగిరి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** అరుకు అందాలను విక్సించడానికి విశాఖపట్నం నుండి పర్యాటకలతో వచ్చిన వాహనం అనంతగిరి మండలం తాడిగూడ జలపాతం దగ్గరలో గల మలుపు వద్ద అదుపు తప్పి పంట పొలంలోకి దూసుకెళ్ళింది.ప్రమాదం జరిగిన వెంటనే క్యాబ్ డ్రైవర్లు, గ్రామస్తులు, వాహనంలో వున్నాటువంటి పర్యాటకులకు బయటకు తీసుకొచ్చారు వారికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో డ్రైవర్స్,గ్రామస్తులు మరియు జలపాతనికి విక్సించడానికి వచ్చిన పర్యాటకులు అంత ఊపిరిపీల్చుకున్నారు.

# కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడానికి వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ప్రవేశపెట్టారని మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయముని రావు అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం వద్ద డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా డిజిటల్ బుక్ ఉంటుందన్నారు. లోకేశ్ తీసుకువచ్చిన రెడ్ బుక్ అన్ని వర్గాల వారికి వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలి అన్నారు. కూటమి ప్రభుత్వములో అన్యాయం గురైన వైసిపి నాయకులు, కార్యకర్తలు డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలన్నారు. మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ కార్యకర్తలకు ఈ బుక్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల సంజీవరావు మాస్టారు, కరణం శశిభూషణ రెడ్డి, ఋషి, తేజ, భాస్కర్ దాస్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రిలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.కోటి ఇటీవల మరణించారు. వారి కుంటుంబానికి అండగా నిలిచారు ఆసుపత్రి సిబ్బంది. కోటబొమ్మాళి పార్టీ కార్యాలయలో కోటి భార్య రత్నంకు రూ.50 వేల రూపాయల నగదును మంత్రి చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో డా. గణేష్, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ గోవిందరావు, పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ గారు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలంటున్న గిరిజన గ్రామాలు



**హిరమండలం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** హిరమండలం మండలంలోని లోకొండ గ్రామపంచాయతీకి చెందిన లో కొండ, మామిడి జోల, ముగడ పేట, గోడిపాడు, పూలకొండ, తాళ్లపాడు, లింగుపురం, మొదలగు గిరిజన గ్రామస్తులు రేషన్ సరుకులు విడిపించుకోవడానికి 6 కిలోమీటర్లు దూరంలో ఉన్న భగీరథపురం కు వెళ్లాల్సి వస్తుందని, గ్రామస్తులు వాపోతున్నారు గిరిజన సంఘ నాయకులు కొద్దిగా రాము, ఎర్రన్నాయుడు ప్రకాశరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంటింటికి రేషన్ సరుకులు సరఫరా చేసేదని, ఈ ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేయడంతో సరుకులు విడిపించుకోడానికి గిరిజన గ్రామస్తులు భగీరథపురంకు వెళ్లాల్సి రావడంతో ఆటోలకు 200 చెప్పున ఖర్చు కావడంతో గిరిజన గ్రామస్తులు లబోదిబోమంటున్నారని, ఈ సమస్యను సంబంధిత అధికారులతో మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని వారు మండిపడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సబ్ డిపోలు ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని వారు కోరుకుంటున్నారు.

## డిజిటల్ బుక్ క్యూ ఆర్ పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రం లో మాజీ శాసన సభ్యులు, పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డి శాంతి సూచనలు మేరకు అన్యాయానికి గురఔతున్న కార్యకర్తలు కోసం రూపొందించిన డిజిటల్ బుక్ పోస్టర్ ను మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావుఆధ్వర్యంలో ఆవిష్కరించారు. దీనివల్ల అన్యాయం కు గురఔతున్న కార్యకర్తల కు మేలు జరుగు తుందన్నారు,కార్యక్రమం లో గండివలస ఆనందరావు చింతాడ సూర్య నారాయణ, జడ్పిటిసి కామక భాగ్యవతి, యంపిపి సవర సావిత్రి, గుడబండి పోలయ్య, ఆగతముడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ గుండె జబ్బులు పట్ల ముందస్తు పరీక్షలు అవసరం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కుటుంబంలో వారసత్వంగా గుండె జబ్బులు ఉన్నట్లయితే తగు వైద్య పరీక్షలు ముందుగా చేయించుకోవడం ముఖ్యమని న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ షా సూచించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో మరణానికి గుండె జబ్బులు ప్రధాన కారణం అన్నారు. ఏటా దాదాపు 18.6 లక్షల మరణాలు దీని కారణంగా జరుగుతున్నాయన్నారు. భారతదేశంలో, హృదయ సంబంధ వ్యాధులు (సివిడిలు) మొత్తం నమోదు అవుతున్న మరణాలలో 28 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయి, ప్రతి మూడు హార్ట్ ఎటాక్ లలో ఒకటి 50 ఏళ్లలోపు వ్యక్తులలోనే సంభవిస్తున్నాయన్నారు. ఎదురుకాబోయే వ్యక్తిగత ప్రమాదాన్ని కనుగొనగలిగితే ఆ జ్ఞానం ఒక అడుగు ముందుకు ఉండటానికి సహాయపడుతుందా గుండె ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో జన్యు పరీక్ష ఎలా సహాయపడుతుందో తెలుసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులలో చాలా మందికి గుండెపోటు, స్ట్రోక్, అధిక రక్తపోటు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉంటే, ముఖ్యంగా చిన్న వయస్సులోనే వారు ఆ ప్రమాద బారిన పడితే, ప్రమాదాన్ని పెంచే కొన్ని జన్యు మార్పులు వారి వారసులకు ఉన్నాయని అర్థం అని, అలాంటి పరిస్థితులలో జన్యు పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుందని సూచించారు.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు

**: డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అజీజ్**



**దుంబ్రిగూడ, సెప్టెంబర్,29, మేజర్‌న్యూస్:** జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అన్నారు. జిల్లా నోడల్ అధికారి పద్మజ పర్యవేక్షణలో సోమవారం దుంబ్రిగుడ, అరకువేలి మండల కేంద్రాల్లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అలాగే జీఎస్టీ రేట్ల మార్పులపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ అజీజ్ మాట్లాడుతూ మద్య తరగతి కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న జీఎస్టీ కంటే మరింత తగ్గించి ప్రజలకు దసరా, దీపావళి కానుకగా అందజేశారని చెప్పారు. ప్రజలు ఇంట్లో వాడుకునే పాల నుంచి తిరిగే కారు వరకు సుమారు 400 వస్తువులపై జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఏదైనా వస్తువులు కొనేటప్పుడు ప్రజలు జీఎస్టీని చూసి కనుక్కోవాలని చెప్పారు. అలాగే వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం అరకువేలి కాఫీ హౌస్, గిరిజన మ్యూజియం, ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించి వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు సంబంధించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు ఎస్వీ ప్రసాద్, జి శేషగిరి నాయుడు, అరకువేలి ఐసిడిఎస్ పిడి ఝాన్సీ భాయి, పీఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## 25 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్ట్

**: కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ**



**పలాస, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పలాస రైల్వేస్టేషన్ సమీపంలో 25 కిలోల గంజాయిని ఇద్దరు నిందితులు అక్రమంగా తరలిస్తుండగా వేరు వేరు కేసులలో వారిని అరెస్టు చేయడం జరిగిందని కాశీబుగ్గ సి.ఐ.వి.సూర్యనారాయణ తెలిపారు.కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో సోమవారం ఆయన తెలిపిన కథనం ప్రకారం.. మొదటి కేసులో ఒరిసాలో కొనుగోలు చేసిన గంజాయిని పలాస రైల్వే స్టేషన్ మీదుగా కలకత్తాకు 10 కిలోల గంజాయితో రైల్వే స్టేషన్ కు వెళుతుండగా పర్లాఖిమిడికి చెందిన సర్వసుద్ధి కుమార స్వామిని అరెస్ట్ చేసి ఆయన వద్ద నుంచి పది కిలోల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండవ కేసులో గజపతి జిల్లా జలంతర్సింగ్ గ్రామానికి చెందిన రాజేష్ బిర ఆనే నిందితుడు ఒరిస్సాలో కొనుగోలు చేసిన 15 కిలోల గంజాయిని తెలంగాణాకు రైలు ద్వారా అక్రమ రవాణా చేసేందుకు పలాస రైల్వే స్టేషన్ కు వెళుతుండగా ఆయనను ఆరెస్టు చేసి గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామని సి.ఐ. సూర్యనారాయణ తెలిపారు.

## అక్టోబర్ 29 నుంచి 31వ తేదీ వరకు విండేర్జి ఇండియా 2025

**విశాఖపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** దేశంలోని గాలి విద్యుత్ రంగానికి చెందిన ప్రత్యేక అంతర్జాతీయ ట్రేడ్ ఫేర్, కాన్ఫరెన్స్ విండేర్జి ఇండియా 2025 7వ ఎడిషన్ ఈ అక్టోబర్ 29 నుంచి 31 వరకు చెన్నై ట్రేడ్ సెంటర్ లో జరగనుంది. భారతదేశం గాలి విద్యుత్ ఉత్పత్తిలో విప్లవాత్మక ముందడుగు వేస్తున్న వేళ, ఈ ఈవెంట్ పునరుత్పత్తి శక్తి భవిష్యత్తును మలిచే గొప్ప అవకాశాలను కల్పిస్తోంది. విండేర్జి ఇండియా 2025 పాలసీ మేకర్లు నియంత్రణ సంస్థలు, అంతర్జాతీయ, దేశీయ పరిష్కార ప్రదాతలు, పరిశ్రమ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువస్తూ ఒక ప్రీమియర్ బీ2బీ (బిజినెస్ టు బిజినెస్) వేదికగా పని చేస్తుంది. ఇరవై పైగా దేశాల నుంచి ప్రదర్శకులు పాల్గొనడం, 15,000 మందికి పైగా సందర్శకులు హాజరుకావడం ద్వారా ఈ వేడుక మరింత విస్తృతంగా జరగనుంది. డెన్మార్క్, జర్మనీ, స్పెయిన్ వంటి గాలి విద్యుత్ దిగ్గజ దేశాల పావిలియన్లు ప్రదర్శన విలువను మరింతగా పెంచనున్నాయి. ప్రారంభ సెషన్‌లో ప్రహ్లాద్ జోషి, కేబినెట్ మంత్రి (కొత్త, పునరుత్పత్తి శక్తి), శ్రీపాద్ యెస్సో నాయక్, రాష్ట్ర మంత్రులు పాల్గొని వేడుకను ప్రారంభిస్తారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రిల్లో భాగంగా అన్న సమారాధనలో మన సిరమ్మ

**తగరపువలస, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** సోమవారం భీమిలి జోన్ , జీ.వి.ఎం.సీ. 2వ వార్డు, స్థానిక సత్యనారాయణ పేట, కొండ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాశరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం భారీ ఎత్తున జరిగిన అన్నసమా రాధన కార్యక్రమంనకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. దుర్గా శరన్న వరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో అక్కడికి చేరుకున్న సిరమ్మను ఉత్సవ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి , కండువా తో ఆమెను సత్కరించి , అనంతరం ఆమెకు దుర్గాదేవి చిత్రపటాన్ని బహూకరించారు. తదనంతరం ఆమె అక్కడకు వచ్చిన భక్తులకు స్వయంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ జీవీఎంసీ రెండో వార్డ్ స్థానిక సత్యనారాయణపేట కొండ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్,వార్డ్ నాయకులు తెడ్లాపు అప్పలరాజు, ఉడుకుల శ్రీరామమూర్తి, నమ్మి భాష, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, దుర్గాదేవి భక్తులు, ప్రజలు మరియు మహిళలు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ కృష్ణంరాజుకు ఘన వీడ్కోలు పలికిన గ్రామస్తులు

**గాజువాక, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పేద ధనిక బేధం లేకుండా 19 సంవత్సరాలు అగనంపూడి చుట్టుపక్కల వైద్యం చేసి ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న పేదల డాక్టర్ ఆయన. అగనంపూడి ప్రాంతంలో ఈ డాక్టర్ అంటే పేదలకు, పెద్దలకు డబ్బుతో పని లేకుండా వైద్యం చేసి వైద్యో నారాయణ అన్న నానుడికి చక్కని తర్కాణం గా నిలిచారు. ఆయనే డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజు. వేటుకూరి వెంకటరామరాజు, మూర్తావతి దంపతులకు తేదీ 1/7/1950 పశ్చిమగోదావరి జిల్లా దిరుసుమర్రి గ్రామంలో జన్మించిన వేటుకూరి కృష్ణంరాజు విద్యాభ్యాసం, ఆర్ఎంపీ డాక్టర్ గా పూర్తిచేసి ఆపై భీమవరంలో ఉన్న డాక్టర్ దంతులూరి విశ్వనాథరాజు ఎంబీబీఎస్ , డి సి హెచ్ , ఎం.ఆర్.సి.పి (లండన్) దగ్గర మూడు సంవత్సరాలు పాటు పూర్తి వైద్యము నేర్చుకున్నారు. అక్కడి నుండి పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం కోపల్లి గ్రామంలో 15 ఫిబ్రవరి 1973 న డాక్టర్ కృష్ణంరాజు గురువుగారు అయినటువంటి డాక్టర్ దంతులూరి విశ్వనాథరాజు గారి చే కృష్ణా క్లినిక్ ప్రారంభం చేసి అక్కడ సుమారుగా 33 సంవత్సరాలు పాటు పేదలకు వైద్య సేవలు అందించారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు 2006 డిసెంబర్ నెలలో అగనంపూడి వచ్చి అప్పటినుండి ఈరోజు వరకు సుమారుగా 19 సం. పేదలకు వైద్య సేవలు అందించి రోగిని ప్రేమించే డాక్టరు గా, మంచి హస్తవాసి డాక్టరు గా పేరుపొంది అందరి మన్ననలు పొంది మంచి మనసున్న పేదల డాక్టర్ గా పేరు పొందారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, ఫార్మా సిటీ ఉద్యోగులు, వారి కుటుంబాలు సైతం డాక్టర్ కృష్ణంరాజు దగ్గర వైద్య సేవలు పొందడం విశేషం. ఒక్క అగనంపూడి వాసులే కాకుండా చుట్టుపక్కల వున్న గ్రామాల ప్రజలు కూడా ఇతని వైద్యంకోసం వేచివుండే వారు. డాక్టర్ కృష్ణంరాజు భార్య పేరు పార్వతి, ఏకైక కూతురు కొత్తపల్లి శిరీష, అల్లుడు మురళి కృష్ణంరాజు వ్యాపారం. సీనియర్ వైద్య నిపుణులుగా అగనంపూడి లో పేద, గొప్ప అనే తారతమ్యం లేకుండా వృత్తి ని దైవముగా గా భావించి అందరికీ సమానంగా రుసుముతో సంబంధం లేకుండా, రోగిని ప్రేమిస్తే సగం రోగం తగ్గిపోతుంది అన్న ఆర్యోక్తికీ సంపూర్ణంగా కట్టుబడి వైద్య సేవలు విస్తృతంగా అందించి ఎన్నో ప్రాణాలు కాపాడిన డాక్టర్ గా పేరుపొందారు ఆయన. పెద్దలు, పేదలందరి మన్ననలను పొందిన 73 సం.ల డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజు సోమవారం తన కుమార్తె అల్లుడు వున్న భీమవరం వెళ్లి విశ్రాంతి తీసుకునేందుకు బయలుదేరి వెళ్లారు .



# డిజిటల్ బుక్ ఆవిష్కరణ

**మధురవాడ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఎండాడ వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు జడ్పీ చైర్మన్, భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీను డిజిటల్ పాసుబుక్ ఆవిష్కరణ చేసి అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడారు. రానున్న రోజుల్లో కార్యకర్తలకే పెద్దపీట,మా కార్యకర్తలను వేధిస్తే ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టం అని అన్నారు. అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ పోస్టర్ ను ఆవిష్కరించామని అన్నారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయం. ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా



చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో బాధితులు ఎవరైనా సరే 'డీబీ.డబ్ల్యూఈవైఎస్ఆర్‌సీపీ.కామ్" https://digitalbook.weysrcp.com అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చు. పార్టీ కార్యకర్తలకి అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ తీసుకొచ్చిన వైయస్ఆర్ సీపీ వైయస్ జగన్ చేతుల మీదుగా డిజిటల్ బుక్ ప్రారంభం చేసాము అన్నారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, చిన్న శ్రీను కుమార్తె మజ్జి సిరి సహస్ర(సిరమ్మ),భీమిలి నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పిటిసిలు,వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు అభివృద్ధికి రైతులు సహకరించాలి

: చైర్మన్ రైతు నాగరాజు



**ఆనందపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** శ్రీ పాండురంగ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవలస సంఘ ఆవరణలో చైర్మన్ రౌతు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘములో నేటి వరకు 1308 మంది సభ్యులు ఉన్నారని రైతుల వద్ద నుంచి రావలసిన అప్పులు 2 కోట్ల 93 లక్షల 64 వేల 631 రూపాయలు, అలాగే సభ్యుల నుండి వాయిదా మీరిన అప్పుల 34 లక్షల 78 వేల రూపాయలు రావాల్సి ఉన్నదని సంఘము నందు సభ్యులు యొక్క షేర్ నగదు 28,55,102 రూపాయలు కలదని తెలిపారు. సంఘము నందు బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వాలని రైతులు ఈ సందర్భంగా చైర్పర్సన్ ను కోరారు. ఎస్టీ ఆధర్ రుణములు మార్ట్ గేజ్ ఎకరాకు ఐదు లక్షల వరకు ఇదివరకు మంజూరు చేస్తున్నట్లు రుణాలను మార్కెట్ విలువ భూములకు పెరగడంతో పది లక్షల వరకు పరిమితి పెంచాలని సభ్యులు కోరారు. ఈ విషయంపై చైర్ పర్సన్ సమావేశంలో మాట్లాడుతానని రైతులకు హామీ ఇచ్చారు ఈ సమావేశంలో డైరెక్టర్ దల్లి రాంబాబు, సీఈవో దశావతారం రైతులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం



**ఆనందపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** అన్నదాన కార్యక్రమం మండలంలోని లొడగలవానిపాలెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం 3 వేలు మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ జడ్పిటిసి కోరాడ వెంకట్రావు మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ బమ్మిడి శ్రీ తారక్, మాజీ ఎంపిటిసి లోడగల వెంకటరావు, గొలగాని వెంకట అప్పారావు, లొడగల సురేష్కుమార్, లొడగల అప్పల నాయుడు, లొడగల సన్యాసిరావు, ముద్దాడ సన్యాసిరావు, అలబోయిన రమణ, గొలగాని సాయి, నమ్మి శ్రీను, పోలిపిల్లి అప్పారావు, బూరి కనకరాజు, అలబోయిన రాము పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ



**పాయకరావుపేట, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట వై జంక్షన్ వద్ద గల పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్,క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్

కంబాల జోగులు,వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అన్యాయానికి గురైన వైకాపా కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు.రాష్ట్రంలో ప్రతి కార్యకర్తక,సామాన్య ప్రజలకు ఏ అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.తమకు జరిగిన అన్యాయాన్ని ఎవరు అయితే నమోదు చేసుకుంటారో వారికి వైకాపా ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు,వైసీపీ మండల అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు,ఉప సర్పంచ్ జగతా శ్రీనివాస్,సర్పంచులు పన్నీరు పాపారావు,కోడా కోటేశ్వరరావు,మేడిశెట్టి రామగోవింద్, వంగలపూడి సరస్వతి రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోగాపురంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం భోగాపురం సచివాలయంలో భోగాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో శ్రేష్ట నారి స్వస్థ పరవార్ అభియోగ కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్యంగా స్త్రీ ఆరోగ్య భద్రత కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు రొమ్ము నోటి గర్భంద్వారా వచ్చే క్యాన్సర్ గురించి వివరించడం జరిగింది హెచ్ బి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లాలం లక్ష్మీ పైడికొండ సిప్పాడ సర్పంచ్ రాజన నాయుడు బాబు జంగులూరు కుం ద్రపు సత్య రావు డాక్టర్ సౌభాగ్య లక్ష్మి పంచాయతీ కార్యదర్శి ఆంధ్ర పాల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది సిహెచ్ఓ లోవ శ్రీ ఏఎన్ఎం జ్యోతి ఆశా కార్యకర్తలు సత్యవతి రామా వరలక్ష్మి సన్యాసమ్మ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబరం

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అనకాపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్, ఎలమంచిలి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పిళ్లా రమా కుమారి ఆధ్వర్యంలో ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 206మంది హెల్త్ చెకప్ చేసుకోవడం జరిగినది. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మండల అధ్యక్షుడు కూంద్రపు నాయుడు బాబు, పిఏసిఎస్ చైర్పర్సన్ గొంతిన భక్త సాయిరామ్, కిషన్ మోర్చా అధ్యక్షులు జే వి ఎస్ రాజు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం భాషా,పప్పు ఈశ్వర్ రావు , చుక్క అనురాధ, పంచదారల కుమారి, బండారు నాయుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుండెపోటు తో పూసపాటి రేగ ఎస్ఐ మృతి..?

**పూసపాటిరేగ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** విజయవాడ దసరా ఉత్సవాలకు బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన పూస పాటి రేగ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న ఎస్సై గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుస్తోంది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన చెందిన ఎస్ఐ శ్రీనివాసరావు గా తెలుస్తోంది.హనుమాన్ పేటలోని ఓ లాడ్జిలో బస చేసిన ఎస్ ఐ శ్రీనివాస్ సోమవారం ఉదయం బాత్రూంలో విగతజీవిగా పడి ఉండడంతో గమించిన లాడ్జి సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన పోలీసులు..అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోవడం తో వీరి కుటుంబం లో తీవ్ర కన్నీటి శోకం నెలకుంది. దీనిపై హాన్ మాన్ పేట పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.



## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

### వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసం వైయస్సార్సీపీ అచ్చు తాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి ఎంపీపీ కోనా సంధ్య ల్చన్న నాయుడు, జడ్పిటిసి లాలం రాము కో,,జెడ్పిటిసి నర్మాల కుమార్, ఎంపీటీసీలు,మండల కోఆప్షన్ ఎంపిటిసి చేపల శ్రీరాములు, రావి శోభన్ బాబు, శనివాడ జువ్వాల నాయుడు, లాలం శ్రీనివాసరావు, ఈత బాబురావు, నగిరెడ్డి నాగేశ్వరరావు, సర్పంచులు, కూంద్రపు సత్యా రావు, లాలం వాసు, గొర్ల అశ్విని నూకరాజు, పంచదార్ల పైడిరాజు, పితాని నాగేశ్వరరావు పంచదార్ల రవి,మండల యూత్ అధ్యక్షులు గంగోలి శ్రీను, శెట్టి నాగేశ్వరావు, పితాని నాగేశ్వరావు, బలిరెడ్డి శీను మహిళలు యూత్ విభాగం వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గుర్తించి వారికి మనోధైర్యం ఇవ్వటానికి ఈ డిజిటల్ బుక్ ను ప్రారంభించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ బుక్ లో వారిపై జరిగిన అన్యాయాలను నమోదు చేసుకుంటే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి తగు న్యాయం జరుగుతుందని అన్నారు.. కార్యకర్తలకు జరిగే దాడులను అక్రమ అరెస్టులను రెడ్ బుక్ రాజ్యాంగంతో నడిపిస్తున్న విధానాన్ని ఖండిస్తూ మనం రెడ్ బుక్ కాదు డిజిటల్ బుక్ ఉండాలి మన కార్యకర్తలపై జరిగిన దాడులు మన దగ్గరే ఉండాలి వాటిని భద్రపరిచి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ అధికారులు ఎక్కడున్నా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు నాయకులకు మనోధైర్యం ఇవ్వాలని కార్యకర్తలకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని నిరూపించడానికి ఈ డిజిటల్ బుక్ ను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు అలానే మొట్టమొదటిసారిగా ఒక కార్యకర్తపై జరిగిన అక్రమ కేసు పై కోర్టు సిఐడి కి అప్ప చెప్పటం హర్షణీయం అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ మాట్లాడిన మాటలు పద్మం భూషణ్ చిరంజీవి ఖండించడం చాలా ఆనందకరంగా ఉంది బాలకృష్ణకు విలువలు లేని మాటలు మాట్లాడి వారి నాన్నగారి విలువను తగ్గిస్తున్నారు. ఈ డిజిటల్ బుక్ స్కానర్ ప్రతి ఒక్కరుతెలియపరిచారు వారిపై జరిగిన అన్యాయాలు ఇందులో నమోదు చేసుకోవాలి మండల వారీగా నాయకులుకు కార్యకర్తలు తెలియపరిచారు.

## వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**మునగపాక, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా రూపొందించిన డిజిటల్ బుక్ ఆవిష్కరణ సోమవారం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు మునగపాక మండలంలో ఆవిష్కరించడం జరిగింది. అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు ముఖ్యఅతిథిగా అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లోచర సుజాత ,మునగపాక జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, ఆడారి అచ్చియ్య నాయుడు , సర్పంచులు దాసరి అప్పారావు, దిమ్మల అప్పారావు , బొడ్డేడ శ్రీనివాసరావు, ఆడారి త్రిమూర్తులు,బి శెట్టి గంగఅప్పల నాయుడు, సుందరపు తాతాజీ,పెతకం శెట్టి రామ జోగినాయుడు,, ఎంపీటీసీలు మద్దాల వీరు నాయుడు, మొల్లేటి శంకర్ , బొడ్డేడ బుజ్జి, మొల్లేటి వినోద్, చీర రమణమ్మ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి అన్నసమారాధనలు

**మునగపాక, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి సంతబయల గణ శంకర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవిని సోమవారం నియోజకవర్గ టిడిపి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాండ్రేగుల చందు అమ్మవార్లను దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పరచిన అన్న సమారాధన ను ప్రారంభించారు, అతిధులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, నేటి యువత ఐక్యమత్యంగా దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో బొడ్డేడ బలరాం, బొడ్డేడ బుజ్జి, మల్ల వెంకట అప్పారావు, బొడ్డేడ ముసలి నాయుడు, బొడ్డేడ రాజు, గండి పెద్ద, ఆళ్ల లోకేష్, శివ గణేష్, ఆడారి నాయుడు, డీలర్ రమేష్, ఓరుగంటి భాస్కరరావు, సన్నెల బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ ఓ ఐ తక్షణమే రద్దు చేయాలి



**గాజువాక, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఈఓఐ తక్షణమే రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ప్రభుత్వము, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈఓఐ తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు సకాలంలో పూర్తి జీతాలు చెల్లించాలని, బకాయి పడ్డ వేతనాన్ని చెల్లించాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఈఓఐ తీసుకురావడం ద్వారా “విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు”అన్న నినాదం మరుగునపడి “విశాఖ ఉక్కు-కాంట్రాక్టర్ హక్కు”గా రూపాంతరం చెందుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం, స్థానిక స్టీల్ యాజమాన్యం వ్యవహరిస్తుంటే స్థానిక ప్రజాప్రతినిధులకు కనపడలేదా అని ఆయన ప్రశ్నించారు. స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు. విజయవాడలో కార్మిక సంఘాలను, ప్రజాసంఘాలను, విద్యార్థి సంఘాలతో తగిన కార్యాచరణ రూపొందించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. స్టీల్ ఐ ఎన్ టి యు సి చీఫ్ పాటర్న్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాలు ఎంతటి నిర్బంధాన్ని ప్రయోగిస్తే అంత ఉవెత్తున విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం ప్రజల్లోకి అంత వేగంగా వెళుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిట్టల్ పరిశ్రమపై చూపుతున్న ప్రేమను విశాఖ ఉక్కు పై కూడా చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు నాయకులు ఎన్ రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్య రామ్, స్టీల్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పి వి రమణమూర్తి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తున్నామని వారు వివరించారు. కేంద్ర ప్రభుత్వం మొండిగా స్థానిక స్టీల్ యాజమాన్యాన్ని ప్రయోగించి కార్మిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, కె ఎస్ ఎన్ రావు, నీరుకొండ రామచంద్ర రావు, టి వి కె రాజు, పుల్లారావు, కె గంగాధర్, బి మహేష్, శ్రీనివాసరెడ్డి, మోహిత్ దీన్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రతినిధులు నమ్మి రమణ, మంత్రి రవి, వంశీకృష్ణ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# సులభ తర వ్యాపార అభివృద్ధికి దిశా నిర్దేశం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** వ్యాపారాలు సులభతరం చేసేందుకు మరియు పరిశ్రమలతో మరింతగా మమేకమయ్యేందుకు ఉద్దేశించిన కార్యక్రమం ఇదని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక వీఎమ్ఆర్డిఏ అరీనాలో జరిగిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సును జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలులోకి తెచ్చిన సంస్కరణలను పరిశ్రమల దృష్టికి తీసుకురావాలన్నది దీని ముఖ్య ఉద్దేశమని, వ్యాపారం చేయడం సులభతరం చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ నిలకడగా అగ్రస్థానంలో ఉందని అన్నారు. . ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యాలలో ఇది ఒకటనీ తెలిపారు. ఈ ఐదేళ్ల కాలానికి, అంటే 2024 నుండి 2029 వరకు, 20 కంటే ఎక్కువ విధానాలు ప్రారంభించబడ్డాయన్నారు. పర్యాటక విధానం, వస్త్ర విధానం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎం ఎస్ ఎమ్ ఈ విధానం వంటివి ఇందులో ఉన్నాయని, ఇది ఈ ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న మార్పుల పట్ల దానికున్న నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కంటే చాలా వేగవంతంగా పనులు చేస్తామని హామీ ఇచ్చారని, భూముల కేటాయింపులు చాలా వేగంగా జరుగుతున్నాయని, ప్రాజెక్టులు నెలల్లోనే ప్రారంభమవుతున్నాయని, ముందుగా వచ్చే వారికి ప్రోత్సాహకాలతో పాటు ఒక నిర్ణీత గడువులోగా, అంటే ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరంలోగా, ప్రాజెక్టులు వాణిజ్య ఉత్పత్తిలోకి వస్తే అదనపు ప్రోత్సాహకాలు ఉంటాయనీ తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ను పరిశీలిస్తే, అందులో ఎన్నో సంస్కరణలు జరిగాయని, నియంత్రణల భారాన్ని తగ్గించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయని, ప్రస్తుతం వ్యాపారం నిర్వహిస్తున్న వారికి మరియు కొత్తగా ప్రారంభించే వారికి భారాన్ని తగ్గించడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టబడ్డాయని అన్నారు. డీమ్డ్ అప్రూవల్ పై జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ లో కూడా చర్చించి, ఈ డీమ్డ్ అప్రూవల్స్ ను అంగీకరించాలని స్పష్టంగా తెలియజేస్తామన్నారు. గత ఏడాది కాలంలో సుమారు 9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని. ఈ పెట్టుబడులు కేవలం కాగితాలపై మాత్రమే కాకుండా అనేక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని. ఉద్యోగాల పరంగా చూస్తే, సుమారు 8 లక్షల ఉద్యోగాలు అవకాశాలు కలుగుతాయని అన్నారు. ాావిశాఖపట్నాన్ని మాత్రమే తీసుకుంటే, టిసిఎస్, కాగ్నిజెంట్, ఎ ఎన్ ఎస్ అర్ మరియు ఇతర ఐటీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు .బ్లూ కాలర్ లేదా బ్రౌన్ కాలర్ ఉద్యోగాలు మాత్రమే కాకుండా, వేల సంఖ్యలో వైట్ కాలర్ ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అనకాపల్లిలో కూడా ఈ మధ్యకాలంలో చాలా పెట్టుబడులు వచ్చాయని, ప్రధానమంత్రి ఎన్ టి పి ఎస్ గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని. సుమారు 30,000 కోట్ల పెట్టుబడితో అనేక యూనిట్లు రావడానికి ఆర్.ఎఫ్.పి.లు జారీ చేయబడ్డాయని, ఎన్ టి పి సి తో పాటు, ఎ ఎం ఎన్ ఎస్ కూడా ఒక క్యాప్టివ్ పోర్ట్‌తో కొత్త స్టీల్ ప్లాంట్‌ను ప్లాన్ చేస్తోందని తెలియజేశారు. పోర్ట్స్ అఫ్ ఫ్యూచర్ ఐ ఎల్ ఏ గా నోటిఫై చేయాలని కొన్ని అభ్యర్థనలు వచ్చాయని, ముఖ్యమంత్రి విశాఖపట్నంలో జరిగిన మారిటైమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నప్పుడు ఈ విషయం ఆయన దృష్టికి తీసుకురాబడిందని తెలిపారు. అదేవిధంగా, లింగ సమానత్వం విషయంలో కూడా సంస్కరణలు తీసుకురాబడ్డాయని అవసరమైన భద్రతా ఏర్పాట్లు ఉంటే ఇప్పుడు మహిళలు 24 గంటలు పనిచేయవచ్చన్నారు. గతంలో ఉన్న పరిస్థితికి, ఇప్పుడు ఉన్న పరిస్థితికి మధ్య తేడాను మీరు చూస్తున్నారని, ఏవైనా లోపాలు ఉంటే, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మీ అందరికీ ఒక సున్నితమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ డైరెక్టర్ రామలింగ రాజు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిగా 2002 వ సంవత్సరంలో సింగిల్ విండో విధానాన్ని ప్రారంభించింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమేనని, 2015 సంవత్సరంలో సింగిల్ డెస్క్ విధానంగా రూపాంతరం చెందిందని, ఇప్పటివరకు ఈ విధానంలో 23 డిపార్ట్మెంట్లకు సంబంధించి 123 లైసెన్సులు అనుమతులు ఇవ్వడం జరిగిందనితెలిపారు.

## ఆనందపురం గ్రామంలో రిసర్వేపై గ్రామసభ



**ఆనందపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామం భూమి రీ సర్వే కోసం గ్రామ సభ ఆనందపురం గ్రామంలో ఈ రోజు నిర్వహించిన రీ సర్వే గ్రామ సభ కోసం డిప్యూటీ తహసీల్దార్ చేతన్ కుమార్ మాట్లాడుతూ తేదీ 03-10-2025 నుంచి గ్రామంలో భూ సర్వే జరుగుతుంది రైతులు అందరూ కూడా కలిసి భూ సర్వేకి చుట్టుపక్కల రైతులు అందరూ తప్పనిసరిగా హాజరై ఎవరి హద్దులు వారు చూపించి భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకొని వచ్చి రీ సర్వే టీమ్ చూపించాలని తెలియచేయడం జరిగింది అనంతరం మీ భూమి మీ హక్కు అని నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్ చేతన్ కుమార్ రీ సర్వే డిటి గోవింద్ గారు మండల సర్వే అప్పన్న వీఆర్వో అప్పారావు సెక్రటరి రఘుబాబు ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి సూరిబాబు లోడగలవానిపాలెం సర్పంచ్ లోడగల రమణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అంగటి రాము గారు ఎక్స్ వైస్ ఏంపీపి మీసాల సత్యనారాయణ భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి ఏంపీటీసి శ్యామల వెంకటరావు లోడలవానిపాలెం ఎక్స్ ఎంపీటీసీ వెంకటరావు బమ్మిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి పీఠం పూజలు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లిలో గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గమ్మ పీఠములో గురు భవాని కాకి శంకర్ గింజ రామకృష్ణ ఆధ్వర్యంలో గంజి వాసు కొండపల్లి నాగేశ్వరరావు ఘనంగా పీఠం పూజలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో భజనలు చేసి గ్రామస్తులను ఆకర్షించారు.

## దివ్యాంగులకు పరికరాల పంపిణీ



**పద్మనాభం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపేలా అండగా నిలవాలని యువ నాయకుడు గంటా రవితేజ అన్నారు. పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దివ్యాంగులకు వీల్ చైర్స్, వాకర్స్, క్రచెస్, కృత్రిమ అవయవాలను రవితేజ పంపిణీ చేశారు. సోషల్ సెక్యూరిటీ స్కీం కింద 10 మంది లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం పద్మనాభం మండలం టిడిపి పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పీటీసీ కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, పద్మనాభం మండలం పిఏసిఎస్ చైర్మన్ మకర అప్పలనాయుడు(అన్నమయ్య), పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, కూటమి నాయకులు, సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యవంతులుగా ఉండాలి

### తల్లిపాలు ఎంతో శ్రేష్టం ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కుటుంబ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే మహిళలు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని అందుకు కావలసిన పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. సోమవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ ఎర్రయమ్మ ఆధ్వర్యంలో జరిగిన పోషణ మాసో ఉత్సవాల కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన మహిళల ఆరోగ్యం గురించి ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలు తమ బిడ్డలకు తల్లిపాలు అందించాలని అది ఎంతో శ్రేష్టమన్నారు. బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంత ముఖ్యమన్నారు. దేశంలో ఆడబిడ్డల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఆడబిడ్డల సంరక్షణపై దృష్టి సారించాలని చెప్పారు. ప్రస్తుత కాలంలో అనేకమంది సిజేరియన్ పై మొగ్గు చూపుతున్నారని అది చాలా ప్రమాదకరమన్నారు. కాబట్టి అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో అంగన్వాడీలు బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రతి చోట భవనాలు నిర్మించే విధంగా వాటికి ప్రహరీలు మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా నాబార్డ్ ద్వారా కృషి జరుగుతుందన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో సిఎస్ఆర్ గ్రాంట్ ద్వారా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ 9 కోట్లతో అంగన్వాడీ అభివృద్ధికి ప్రతిపాదిస్తున్నారని చెప్పారు. పరిస్థితులు కనుగొనంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలి తప్ప పూర్వపు విధానాలు ద్వారా ప్రైవేట్ వ్యక్తులతో పురుడు పోయించుకోవద్దని చెప్పారు. అలాగే ఘనచరిత్ర గల మాడుగుల హల్వాకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చే విధంగా ఐఎస్ఐ మార్కు లభించే విధంగా కృషి చేస్తున్నామని అందుకు ఆసక్తిగల అభ్యర్థులు ముందుకు రావాలన్నారు. త్వరలో జరగనున్న విజయనగరం అమ్మవారి జాతరలోని విశాఖ బీచ్ ఉత్సవాలలో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేస్తామని చెప్పారు. సందర్భంగా 20 మంది గర్భిణీలకు సీమంతలు నిర్వహించి పసుపు కుంకుమలు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీవి రాజారాం మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు ఎండిఓ గోపాలరావు, కోప్షన్ నెంబర్ ఉనీషా, సహకార సంఘం అధ్యక్షుడు దేవుడు మహిళలు అధికారులు అంగన్వాడీ టీచర్లుదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన జిఎస్టి రేట్లు మహిళా సాధికారతకు బాటలు




**తగరపువలస, సెప్టెంబర్, 29 మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయంతో తగ్గిన జిఎస్టి రేట్లు మహిళా సాధికారతకు బాటలు వేస్తాయని జిఎస్టి అధికారులు తెలిపారు.విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం తాళ్లవలస గ్రామంలో జీఎస్టీ అధికారులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి అతిథులుగా ఆర్.శ్రీనివాసరావు, యు.విజయకుమార్ వర్మ తదితర జిఎస్టి అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిఎస్టి, రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ద్విచక్ర, ఆటో, కార్లు ఎలా వివిధ రకాలైన వాహనాలకు సుమారు 10,000 నుండి లక్షన్నర వరకు ధరలు తగ్గాయన్నారు. వీటితోపాటు వాహనాల విడిభాగాలు, రైతులకు ఉపకరించే యంత్రాల్లో సైతం ధరల్లో మార్పులు వచ్చాయన్నారు. అదేవిధంగా నిత్యావసర వస్తువుల ధరలలో ధరలు తగ్గి సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతోందన్నారు. జిఎస్టి తగ్గింపు నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజల జీవనోపాధి మరింత మెరుగుపడుతుందన్నారు. ఇల్లు కట్టుకునే వారికి సిమెంట్ ఐరన్ వంటి వస్తువులపై జిఎస్టి తగ్గింపు ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. దేశవ్యాప్తంగా 99% వస్తుసేవలు పన్ను రహిత లేదా 0%, 5% 18% జిఎస్టి పరిధిలో ఉన్నాయన్నారు కొనుగోలు శాతం పెంచి తద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ అభివృద్ధికి తోడ్పడాలని అటు కేంద్ర ప్రభుత్వం ఇటు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి నరసింహారావు, ఎంపీటీసీ కోరాడ రమణ,స్థానిక ఉప సర్పంచ్ బుద్దరాజు సత్యనారాయణరాజు(బుజ్జి రాజు) పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువకుల్లో పెరిగిపోతున్న హార్ట్ అటాక్స్...

**- కేర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి వి రావు**

**ఆరిలోవ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** ఒకప్పుడు వృద్ధులకే పరిమితమయ్యే హార్ట్ అటాక్స్ ఇప్పుడు యువకుల్లో కూడా గణనీయం గా పెరిగిపోవడం దురదృష్టకరమైన పరిణామమని కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ సి. వి. రావు అన్నారు.సోమవారం ఆరిలువ కేర్ హాస్పిటల్ లో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భం గా గుండె పరీక్షలకు రాయితీ తో కూడిన ప్యాకేజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో డాక్టర్ సి వి రావు మాట్లాడుతూ చాలా మంది నిశ్శబ్ద హృద్రోగ ప్రమాద కారకాల వల్ల ఆకస్మత్ గా ప్రాణాలుకోల్పోతున్నరన్నారు.క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చున్నారు. కేర్ హాస్పిటల్స్ సి ఒ ఒ మయూఖ్ చౌదరి మాట్లాడుతూ ప్రివెంటివ్ కార్డియాక్ కేర్ కోసం సరసమైన ప్రత్యేక హార్ట్ స్మార్ట్ ప్యాకేజీని ప్రారంభించా మన్నారు. రూ 999 ప్యాకేజీ లో షుగర్,కొలస్ట్రాల్,ఈసీజీ,టి ఎమ్ టి,2డి ఎకో,డాక్టర్ కన్సల్టెషన్ వుంటాయన్నారు.ప్రజలు తమ గుండె ఆరోగ్యాన్ని




పర్యవేక్షించడంలో, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఈ ప్యాకేజీ డిసెంబర్ 31వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలి

**- మరొక ఫిర్యాదు చేసిన జానకిరామ్**

**- పి జి ఆర్ ఎస్ లో ఆర్డీవో కు వినతి పత్రం**



**నర్సీపట్నం, సెప్టెంబరు 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు వేదిక కు 12 దరఖాస్తులు వచ్చాయని ఏవో సుధాకర్ తెలిపారు. అందులో భాగంగా నర్సీపట్నం సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరుగుతున్న అవకతవకలు .అన్యాయాలు భూకబ్జాలు. ఏకపక్ష కమిటీ వేస్తూ సంఘ సభ్యులు మోసం చేస్తున్నారని ఇంకా మరెన్నో అవకతవకులు జరుగుతున్నాయని గత పది సంవత్సరాలుగా ఎటువంటి రికార్డులు మెయిన్టెయిన్ చేయకుండా అడ్డగోలుగా భక్తులు సమర్పిస్తున్న కానుకలను లెక్కలు చెప్పకుండా దోపిడీ చేయడమే కాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వయోల లిలియన్ చిన్న పిల్లల మొదలుకొని వృద్ధుల వరక జరుపుతున్న కార్యక్రమాల్లో కానుకలు దోపిడీ చేస్తూ చర్చికి ఇవ్వకుండా అనుభవిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు స్పందించి త్వరలోనే సమగ్ర దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. నర్సీపట్నం గుర్రాల రోడ్డులో గల 28వ వార్డులో ట్రాన్స్ఫారం కరెంటు తీగల వలన ప్రజలు భయోందాలునకు గురవుతున్నారని వెంటనే ట్రాన్స్ఫర్ మార్చి కరెంటు తీగలను సరిచేయాలని వార్డు ప్రజలు ఫిర్యాదు చేశారు. పెన్షన్ కొరకు. భూ సమస్యల కొరకు వినతి పత్రాలు అందజేశారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సరస్వతీ పూజలు.. చండీ హెూమాలు



**కొయ్యూరు, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** కొయ్యూరు కొండపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా కీర్తిశేషులు అనిశెట్టి సత్యనారాయణ కుమారుడు శ్రీ అనిశెట్టి చిరంజీవి , శ్రీ లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా సుమారు రూ.40,000 ఖర్చు చేసి రాజమండ్రి నుంచి వేదపండితుల చే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజలు శ్రీ ధనుకొండ సాయి శర్మ (కొయ్యూరు శివాలయం పంతులు) ఆధ్వర్యంలో, అలాగే ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వరహాగిరి కృష్ణశర్మ పర్యవేక్షణలో, ఆయన కుమారుడు వరహాగిరి రమాకాంత్ శర్మ తో కలిసి ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యంగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. విద్యా దాత అయిన అమ్మవారిని ఆశీర్వదించమని చిన్న పిల్లలు, విద్యార్థులు, తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో ఈ పూజలో పాల్గొన్నారు.

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న బుడుమూరి

**ఆరిలోవ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు



సింహగిరి కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు 9 వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాల స్వీకరించి, భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, స్థానిక నాయకులు అనుగు పల్లి ఈశ్వరావు, శంకర్,స్థానిక సంఘం ప్రెసిడెంట్ ఈశ్వరావు, బుడుమూరి చినరమణ, రాయి అప్పాజీ, నూకబాబు, చెవ్వేటి హరి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ప్రత్యేక పూజలు పాల్గొన్న రావాడ సర్పంచ్ సన్యాసినాయుడు



**పరవాడ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మాల ధరించిన రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వీటిలో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. ప్రతి ఏట సర్పంచ్ సన్యాసినాయుడు అయ్యప్ప స్వామి మాల ధారణ చేస్తారు. ఈ ఏడాది దుర్గా మాల కూడా ధరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## శాంతి స్వరూపణీ దేవి ఆలయంలో చిత్రపటాలు పంపిణీ

**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** రాసవానిపాలెం లో శాంతి స్వరూపిణి దేవి ఆలయం వద్ద చిత్ర పటాలు పంపిణి చేసిన వైస్సార్సీపీ విశాఖ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ పొట్నూరు వాసు, ఆశ దంపతులు దసరా నవరాత్రుల్లో అమ్మవారు రోజుకో రూపంలో మనకు దర్శనమిస్తారనే విషయం తెలిసిందే. అయితే.. ఈ నవరాత్రుల్లో అన్ని రోజులు అమ్మవారి ఆరాధనకు అత్యంత ముఖ్యమైనవే. కానీ మూలా నక్షత్రం వచ్చే రోజు అంటే అమ్మవారికి అత్యంత ప్రీతికరమైనదని పండితులు చెబుతారు. ఇంకా చెప్పాలంటే.. ఈ మూల నక్షత్రం అనేది సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం. అందుకే ఈ మూల నక్షత్రానికి అంతటి మహత్తు ఉందని చెబుతారు. ఈ మూల నక్షత్రం రోజు తెలుపు రంగు వస్త్రాలు ధరించి అమ్మవారిని ఆరాధించాలి. ముఖ్యంగా..ఈ రోజున పిల్లలు సరస్వతీ దేవి మంత్రాలు చదవడం, అమ్మవారిని పూజించడం, పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేయడం వల్ల పిల్లలు చదువు, ఆటలు, ఉద్యోగాల్లో బాగా రాణిస్తారు అని నిమిత్తం. రేసపువాణిపాలెం శాంతి స్వరూపిణి దేవి ఆలయం వద్ద సరస్వతి పూజ కార్యక్రమం రెండు వందలమంది పిల్లలు పూజలో కూర్చున్నారు, ఈ పూజలో కూర్చున్న పిల్లలకు శ్రీ శాంతి స్వరూపిణి దేవి చిత్ర పటాలు పంపిణి చేసిన వైస్సార్సీపీ విశాఖ సోషల్ మీడియా విశాఖ జనరల్ సెక్రటరీ పొట్నూరు వాసు ఆశ దంపతులు, అంగరంగ వైభవంగా జరుగుతున్నా ఈ సరస్వతి దేవి పూజలో పిల్లలకు అన్నీ పూజ సామాగ్రితో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ శాంతి స్వరూపిణి ఆలయకమిటీ నిర్వహిస్తుంది.



## ఆశా దరఖాస్తుల స్వీకరణకు మరో 30 రోజుల గడువు పెంపు



**అనకాపల్లి, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అందరు వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు/యుపిహెచ్ సిలకు ఆశా అప్లికేషన్ల నియామకాల సమర్పణకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చివరి తేదీ పొడిగింపు చేయడమైనదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఎమ్ హైమవతి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21వ తేదిన జరిగిన దిశ సమావేశంలో, ఆశా వర్కర్ల నియామక ప్రక్రియకు సంబంధించి దిశ సభ్యులు కొన్ని అంశాలు/సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భాన్ని పరిగణనలోకి తీసుకుని, అనకాపల్లి జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారు. హెడ్ ఆఫీసర్‌లో తాత్కాలిక మెరిట్ జాబితాల తయారీకి పూర్తి స్థాయి పత్రాలతో దరఖాస్తులను సమర్పించడానికి గడువును మరో 30 రోజులు పొడిగించారు. దీని ప్రకారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సూచనలు జారీ చేయబడ్డాయి. ఆశా నియామకానికి సంబంధించి, మీ పిహెచ్సీ సీనియర్ అసిస్టెంట్ %డ% ఆశా నోడల్ ఆఫీసర్లకు వచ్చే ప్రతి దరఖాస్తును అందించిన ఎక్సెల్ షీట్‌లో (సూచించిన ఫార్మాట్‌లో జతచేయబడి) నమోదు చేయాలి. ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయండి. వీహెచ్ఎస్ఎన్సీ కమిటీ సభ్యులు సంతకం చేసిన 1వ, 2వ, 3వ ప్రాధాన్యతలను నమోదు చేసుకోండి. ఏవైనా రిఫరెన్స్‌లు ఉంటే, సంబంధిత కాలమ్‌లో ఆ వ్యక్తి పేరు, హెూదాను వ్రాయండి. చాలా మంది దరఖాస్తుదారులు పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్)లో ఫిర్యాదులు దాఖలు చేస్తున్నారు. అటువంటి దరఖాస్తుదారుల కోసం, రిమార్క్స్ కాలమ్‌లో వారి ఫిర్యాదును పేర్కొంటూ ఒక గమనికను జోడించండి. (ఈ ఫిర్యాదులలో ఎక్కువ భాగం ఆశా దరఖాస్తులపై పరిధీయ పరికరాల నుండి నివేదించబడ్డాయి.) అన్ని ఎంట్రీలను పూర్తి చేసిన తర్వాత, వాటిని ఎక్సెల్ షీట్‌లో చక్కగా టైప్ చేసి, ఒక వారంలోపు dmhoakp@yahoo.com కు ఇమెయిల్ ద్వారా పంపండి.

## 11 వ వార్డు లో మహా అన్నదానం

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



**ఆరిలోవ, సెప్టెంబర్ 29, మేజర్‌న్యూస్: జీవీఎంసీ,11వ వార్డు పరిధిలోని** గాంధీనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా లలితాంబిక ఆలయం వద్ద శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా సోమవారం సుమారు 6 వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సేవా సంఘం అధ్యక్షులు కాకి గంగ రాజు, గ్రామ సేవా సంఘం కార్యదర్శి కుందూరి కృష్ణ, తెలుగు దేశం నాయకులు మోదీ అప్పారావు, 11, 12 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ లు రాగతి అచ్యుతరావు, ఒమ్మి అప్పలరాజు,11, 12 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, గాడి సత్యం, మంగరాజు, శేఖర్, రావాడ జయ తదితరులు పాల్గొన్నారు.